




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

శుక్రవారం 9, జనవరి, 2026




# పట్వారి గూడెంలో.. అభివృద్ధి ప్రదాతకు అవమానం

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) - ఆలు లేదు సూలు లేదు కొడుకు పేరు సోమలింగం అన్న సామెత చందంగా ఉంది కొందరు అధికారుల పరిస్థితి. ఎటువంటి రహదారులు మంజూరు లేకుండా...ముందుగా వ్యాపారులకు అధిక సమయం ఇవ్వకుండా ఆక్రమణల పేరుతో చిరు వ్యాపారుల పొట్టపై కొడుతూ చోటా వ్యాపారుల ఉసురు పోసుకుంటున్న సంబంధం లేని కొంతమంది అధికారులపై మండల పరిధిలోని పట్వారి గూడెం గ్రామ ప్రజల ఫైర్ అవుతున్నారు. చిరు వ్యాపారాలు చేసుకొని జీవనం సాగిస్తున్న వారి దుకాణాలను ఆక్రమణల పేరుతో కనికరం లేకుండా జెసిబి లతో తొలగించడంపై వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు గతంలో మార్కింగ్ ఇచ్చినప్పటికీ అధికారులు దుకాణాలు ఖాళీ చేయటానికి అధిక సమయం వెచ్చించకుండా అతి కొద్ది సమయంలోనే దుకాణాలను తొలగించడం పై చిరు వ్యాపారుల లబోదిబో అంటున్నారు.

వివరాలు 2లో..

- మంత్రి తుమ్మల ప్రారంభోత్సవ శిలాఫలకం దిమ్మెను తొలగించిన ఓ నీలి నీడ అధికారి..
- చిరు వ్యాపారుల దుకాణాల తొలగింపు పై ప్రజలు ఫైర్..
- ఎవరు ఆ.... అధికారి....?








# ఎన్నికలు ఏవైనా సిపిఐదే హవా

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) - ఎన్నికలు ఏవైనా సిపిఐదే హవా అని, ఎవరు ఎన్ని జిమ్ముక్కులు చేసినా, ఎత్తుగడలు వేసినా. నోర్లు పారేసుకున్నా ఎర్రజెండా రెపరెపలను నిలువరించడం ఎవరి తరం కాదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. స్థానిక సిపిఐ కార్యాలయం శేషగిరి భవన్లో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సమర భేరి సభ సిపిఐ కంచర్ల జమలయ్య, మునిగడప వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడారు. త్వరలో కార్పొరేషన్ ఎన్నికలు జరగనున్నాయని, త్వరలో నోటిఫికేషన్ విడుదల కానుందని చెప్పారు. కొత్తగా ఏర్పడిన కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో సిపిఐ సత్తా చాటాలని చెప్పారు.

2లో


- పాతికెళ్ల నిరీక్షణ పాల్వంచకు ఎన్నికలనిర్వహణకు చేసిన కృషి ఫలించింది
- రాజకీయ ఓనమాలు తెలియని వ్యక్తుల విమర్శలు హాస్యాస్పదం
- పొత్తులకు ముందుకొస్తే స్వాగతిస్తాం
- కార్పొరేషన్ ఎన్నికల్లో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే పునరావృతం
- సిపిఐ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేయాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు





# పొంగులేటి ఇంట ఆత్మీయ 'మాధురి'యం..!

స్వరాజ్యమ్మ... శ్యామలమ్మల పర్యవేక్షణలో పసందైన వంటకం!



ఖమ్మం ,సూర్య బ్యూరో : అధికార హెూదా కన్నా ఆత్మీయతకే పెద్దపీట వేస్తోంది తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నివాసం. సంక్రాంతి పండుగ అంటే కేవలం వేడుక మాత్రమే కాదు, తోటి మనుషుల నోరు తీపి చేయడమే అసలైన పండుగ అని చాటుతున్నారు ఆయన సతీమణి మాధురి. ప్రతీ ఏటా తమను నమ్ముకున్న వారికి రుచికరమైన పిండివంటలు అందించే ఆనవాయితీని ఈ ఏడాది కూడా కొనసాగిస్తున్నారు.

2లో



# ఎన్నికలు ఏవైనా సిపిఐదే హవా

మొదటి పేజీ తరువాయి



60 డివిజన్లలో పోటీ చేసేందుకు సిపిఐ అభ్యర్థులు సిద్ధంగా ఉన్నారని, పొత్తులతో కలిసి వచ్చే వారిని స్వాగతిస్తామని, లేదంటే పంచాయితీ ఎన్నికల్లో మాదిరిగానే ఒంటరి పోరుకైనా సిద్ధమే అని చెప్పారు. సిపిఐది ఏముంది అంటూ కొందరు విమర్శలకు దిగుతున్నారని, ఇలాంటి విమర్శలు మానుకోవాలని చెప్పారు. ఎవరి సత్తా వారికి ఉంటుందని, తమ సత్తా ఎంటో పంచాయితీ ఎన్నికల్లో చూపించామన్నారు. గడిచిన స్థానిక ఎన్నికల్లో మేజర్ గ్రామ పంచాయితీ లను సిపిఐ కైవసం చేసుకుందని, అవాకులు చెవాకులు పేలే వారికి ఇది గుణపాఠమే కాదా అన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు కోసం ప్రభుత్వాన్ని ఒప్పించామని, ఆ నాటి నుండి నేటి వరకు కోట్లాది రూపాయ నిధుల తీసుకొచ్చి అభివృద్ధికి పాటుపడుతన్నామన్నారు. గత 20 నం.లుగా మున్సిపల్ ఎన్నికలు జరగకుండా కొందరు రాజకీయ నాయకులు అడ్డుకున్నారని, వారి స్వలాభం కోసం ఈ ప్రాంత ప్రయోజనాలను తాకట్టు పెట్టారని, అభివృద్ధిని అడ్డుకున్నారని మండిపడ్డారు. కుప్పిగంతులు ఎంతో కాలం సాగవని, అన్ని రోజులూ ఒకేలా ఉండావని గుర్తు చేశారు. ప్రజా సంక్షమానికి తొలినాళ్ల నుండి సిపిఐ కట్టుబడి ఉందని, ప్రజా సమస్యల పరిష్కారానికి పదవులున్నా లేకున్నా కృషి చేశామని, ఇప్పుడు ఎంఎల్ఏ గా నియోజకర్గాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. అరాచక పాలన సాగిన రోజుల నుండి ప్రజలకు విముక్తి కలిగిందని, ప్రజలు ప్రశాంతతను కోరుకుంటున్నారని, ధౌర్జన్యాలు, దోపిడీలు, కబ్జాలు లేని జనరంజక పాలన ప్రస్తుతం ఇక్కడ సాగుతోందని చెప్పారు. ప్రశాంతతకు మారుపేరుగా మారిన ఈ ప్రాంతంలో గందరగోళం సృష్టించాలని ఎవరి ప్రయత్నించినా చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని, ఎంతటి వారినైనా ఉపేక్షంచబోమని హెచ్చరించారు. రానున్న కార్పోరేషన్ ఎన్నికల్లో సిపిఐ బలపరిచిన అభ్యర్థుల విజయానికి సైనికుల్లా పనిచేయాలని, అత్యధిక స్థానాలన కైవసం చేసుకునేందుకు పాటుపడాలని సూచించారు. ఇందు కోసం ఇప్పటి నుండే ప్రణాళికలు రచించి డివిజన్లలో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు విశ్వనాథం, వి పూర్ణచంద్రరావు, సలిగంటి శ్రీనివాస్, కందుల భాస్కర్, రాహుల్, ఫహీం, జిల్లా సమితి సభ్యులు, డివిజన్ల కార్యదర్శులు, మాజీ కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉత్సాహం, శారీరక దృఢత్వం పెంపొందుతాయి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

### విజయవంతంగా ముగిసిన బెటాలియన్ యాన్యువల్ స్పోర్ట్స్ గేమ్స్ వేడుకలు



**కొత్తగూడెం ,సూర్య (మేజర్ న్యూస్) –** పోలీసు సిబ్బందికి మానసిక ఉత్సాహం, శారీరక దృఢత్వం పెంపొందించడంలో క్రీడలు ఎంతగానో దోహదం చేస్తాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలియచేశారు. బెటాలియన్ అన్యువల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2025–26 వార్షిక క్రీడలు గురువారం ఘనంగా ముగిసిశాయి. బెటాలియన్ కమాండెంట్ డి.శివప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు, అదనపు కమాండెంట్ బి.వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో 4 రోజుల పాటు రసవత్తరంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ హాజరై ఫైనల్ కు ఎంపికైన 4ఐ 100 రీలే , టగ్ అఫ్ వార్ జట్లను ప్రారంభించారు. అనంతరం వివిధ కంపెనీల పోలీసు క్రీడా సిబ్బంది, అధికారులు కలెక్టర్ కి మైదానములో కవాతు నిర్వహించి వారికి గౌరవ వందనం చేశారు. క్రీడలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన పోలీసు సిబ్బంది, అధికారులకు కలెక్టర్ చేతుల మీదుగా కమాండెంట్ బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడలలో విజయం సాధించిన పోలీసు సిబ్బందిని ముందు ముందు జరగబోయే రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి క్రీడా పోటీలలో ఎంపికై, అక్కడ కూడా ఉత్తమ ప్రతిభ కనపరచాలని కోరుకుంటూ క్రీడా కారులను అభినందించారు. అనంతరం సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ లు డి.శ్రీనివాసరావు, కె.శంకర్, ఆర్.ఐలు, ఆర్.ఎస్.ఐలు, బెటాలియన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసిన దొండపాటి శ్రీనివాసరావు



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** ప్రగతి భవన్ లో గురువారం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ను ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు దొండపాటి శ్రీనివాసరావు(వాసు) కలిసారు. ప్రగతి భవన్ లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను తెలంగాణ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య తొ కలిసి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వాసు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ పుష్పగుచ్ఛం అందచేసారు.

# పట్వారి గూడెంలో.. అభివృద్ధి ప్రదాతకు అవమానం

మొదటి పేజీ తరువాయి

అంతంతమాత్రంగా ఉన్న వ్యాపారాలతో ఇబ్బందులను ఎదుర్కొంటున్న వ్యాపారుల జీవనంలో ఆక్రమణల పేరుతో దుకాణాలను తొలగించడం దిక్కుతోచని పరిస్థితులను వ్యాపారులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలోనే 2014 సంవత్సరంలో పట్వారిగూడెం నుండి సత్తుపల్లి ప్రధాన రహదారి ఏర్పాటుకు శంకుస్థాపన చేసి ప్రారంభోత్సవం నిర్వహించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శిలాఫలకం దిమ్మెను కూడా తొలగించడంపై మంత్రి తుమ్మల అభిమానులు... ప్రజలు అధికారులపై గుర్రుగా ఉన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం కోసం అహర్నిశలు శ్రమిస్తూ పామాయిల్ రైతుల కుటుంబాలలో ఆనందోత్సవాలు నింపిన రైతు బాంధవుడు.. అభివృద్ధి ప్రదాత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శిలాఫలకం దిమ్మెను తొలగించడం పై కొందరు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేరు ప్రఖ్యాతలను కించపరచడంపై ఆయన అభిమానులు ఆగ్రహం తో ఉన్నట్లు సమాచారం మారుమూల గ్రామాల కొండ రెడ్ల గిరిజనుల జీవితాలలో వెలుగులు నింపి గిరిజన కుటుంబాలు అన్ని విధాల అభివృద్ధి చెందటానికి ఎన్నో సంక్షమ కార్యక్రమాలకు బాటలు వేసిన మంత్రి తుమ్మల అంటే ఒక బ్రాండ్ అని అందరికి తెలిసిన సత్యం.. మారుమూల ప్రాంతాలలో....కూ గ్రామాలలో ఆయన ప్రారంభోత్సవాలు నిర్వహించిన శిలాఫలకాలు ఇప్పటికి దర్శనం ఇస్తుండడం గమనార్హం. అటువంటి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభోత్సవం నిర్వహించిన శిలాఫలకం దిమ్మెను తొలగించడం అమానుషం అని కొందరు రాజకీయ మేధావులు బహిరంగ గానే చర్చించుకుంటున్నారు. ఈ క్రమంలోనే మాజీ ముఖ్యమంత్రులు, దివంగత నేతలు నందమూరి తారక రామారావు, వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలను కూడా తొలగించడం పట్ల ఆ నేతల అభిమానులు,ఆయ పార్టీల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

### సమయం ఇవ్వకుండా చిరు వ్యాపారుల దుకాణాలను తొలగించడం దారుణం..

### టీడీపీ నేత.. సొసైటీ మాజీ డైరక్టర్.. కట్టం ఎర్రప్ప..

ముందుగా ఎటువంటి సమాచారం లేకుండా..వ్యాపారులకు నోటీసులు ఇవ్వకుండా చిరు వ్యాపారస్తుల దుకాణాలను తొలగించడం దారుణమైన సంఘటనని తెలుగుదేశం పార్టీ నాయకులు, సొసైటీ మాజీ డైరెక్టర్ కట్టం ఎర్రప్ప అన్నారు. ముందుగా తెలియపరిచి కొంతకాలం సమయం ఇచ్చి తొలగిస్తే బాగుండేదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు చోటా మోటా వ్యాపారం చేసుకునే వ్యాపారస్తుల జీవితాలను దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు తొలగిస్తే బాగుండేదాని అన్నారు పట్వారి గూడెం గ్రామంలోనే కాకుండా రద్దీగా ఉండే మండల కేంద్రంలో కూడా ముందుగా సమాచారం ఇచ్చి ఇటువంటి చర్యలు చేపడితే ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు.

# పొంగులేటి ఇంట ఆత్మీయ 'మాధురి'యం..!







మొదటి పేజీ తరువాయి

ఈసారి పిండివంటల తయారీలో ఒక ప్రత్యేకత సంతరించుకుంది. తన అత్తమ్మ స్వరాజ్యమ్మ... అమ్మ శ్యామలమ్మల పర్యవేక్షణలో ఈ వంటలను సిద్ధం చేయిస్తున్నారు. కుటుంబంలోని ఈ ఇద్దరు పెద్దల సమక్షంలో... పాతకాలపు రుచులు ఉట్టిపడేలా వంటశాల సందడిగా మారింది. హైదరాబాద్ నుంచి ప్రత్యేకంగా ఇక్కడికి వచ్చి... మరీ ముఖ్యంగా ఇంట్లోని పెద్దల మార్గనిర్దేశంలో ఈ వంటకాలు చేయించడం విశేషం.

### ఘుమఘుమలాడే పసందైన రుచులు

ఖమ్మం శ్రీనగర్ కాలనీలోని మంత్రి క్యాంప్ కార్యాలయం ప్రస్తుతం ఓ పెద్ద వంటిల్లులా మారిపోయింది. నేతి అరిసెలు.... ఫ్లవర్ బాదుషాలు... మిక్చర్... నెలవంకలు వంటి నోరూరించే రుచులు అక్కడ సిద్ధమవుతున్నాయి. "మా కోసం నిరంతరం శ్రమించే సిబ్బంది కూడా మా కుటుంబ సభ్యులే" అని మాధురి పేర్కొన్నారు. బయట కొన్న స్వీట్ల కంటే తమ చేతులతో చేసి పెట్టే వంటకాల్లోనే నిజమైన ప్రేమ ఉంటుందని ఆమె నమ్మకం.

### ఏడాది పొడవునా పంచే అనురాగం

పొంగులేటి కుటుంబానికి పదిమందితో ప్రేమను పంచుకోవడం ఎప్పటి నుంచో ఉన్న అలవాటు. వేసవిలో ఆవకాయ పచ్చడి... ప్రతీ సంక్రాంతి పండుగ వేళ పిండివంటలు పంపడం ఆ కుటుంబానికి ఒక ఆచారంగా మారిపోయింది. ఎన్ని పనులున్నా... తమను నమ్ముకున్న మనుషులను గౌరవించే ఈ సంస్కృతి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అందరి హృదయాలను హత్తుకుంటోంది.

# మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పై నామ నాగేశ్వరరావు చేసిన వ్యాఖ్యలు అత్యంత హేయమైనవి

### మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు తీవ్ర ఆగ్రహం



**దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, జిల్లా సీనియర్ నాయకులు తుమ్మల నాగేశ్వరరావు ని ఉద్దేశించి మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు చేసిన అనుచిత వ్యాఖ్యలను మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తీవ్రస్థాయిలో ఖండించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగా జిల్లా అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న తుమ్మల ని, పలువురు మంత్రులను ఉద్దేశించి నామ నాగేశ్వరరావు వాడిన అసభ్య పదజాలం ఆయన రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనం అని అన్నారు. గతంలో నామ నాగేశ్వరరావు ఎంపీగా గెలిచినప్పుడు తుమ్మల మీకు ఏ విధంగా అండగా నిలబడి గెలిపించారో ఒకసారి ఆత్మవిమర్శ చేసుకోవాలనీ, ఎవరి భుజాల మీద ఎక్కి గెలిచారో, వారినే ఈరోజు విమర్శించడం కృతజ్ఞతాహీనతగా భావిస్తున్నామన్నారు. తుమ్మల జిల్లా ఆత్మగౌరవానికి ప్రతీక అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగా రైతు సంక్షమం కోసం పని చేస్తున్న ఆయనపై ఇటువంటి అసభ్యకర వ్యాఖ్యలు చేయడం జిల్లా ప్రజలను అవమానించడమే అని రాజకీయాల్లో విమర్శలు సహజం, కానీ ఇలాంటి నీచమైన భాష వాడటం తగదన్నారు. నామ నాగేశ్వరరావు వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని, మంత్రి తుమ్మల కి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఓటమి చెంది నిరాశలో ఉన్న నామ నాగేశ్వరరావు పిచ్చి ప్రేలాపనలు మానుకోవాలని, లేనిపక్షంలో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# ప్రశాంతంగా ముగిసిన టెట్ పరీక్షలు

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**సుజాతనగర్,సూర్య (మేజర్ న్యూస్)-** టెట్ 2026 పరీక్షల నిర్వహణలో భాగంగా గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అబ్దుల్ కలాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నలాజికల్ సైన్సెస్‌లో నిర్వహించిన టెట్ పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఈ పరీక్ష కేంద్రంలో సెషన్ 1 కు మొత్తం 100 మంది అభ్యర్థులు కేటాయించగా, అందులో 87 మంది హాజరై 13 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. అదే విధంగా సెషన్ 2 కు 100 మంది అభ్యర్థులు కేటాయించబడగా, 56 మంది హాజరై 44 మంది గైర్హాజరయ్యారని కలెక్టర్ వివరించారు. రెండు సెషన్లలోనూ పరీక్షలు ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రంలో భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టడంతో పాటు, పరీక్ష నియమ నిబంధనలు కట్టుదిట్టంగా అమలు చేసినట్లు తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు.

# ఐ.ఎల్.పి.ఏ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా కామేష్ నియామకం



**కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్) -** ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా కొత్తగూడెం పట్టణానికి చెందిన న్యాయవాది యెర్రా కామేష్‌ను ఐ.ఎల్.పి.ఏ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.జే.శాంసన్ నియమించారు. ఈసందర్భంగా కామేష్ మాట్లాడుతూ న్యాయవాదుల హక్కులు, న్యాయవాదులు ఎదుర్కొంటున్న వృత్తిపరమైన, సామాజిక,ఆర్థిక సమస్యలపై నిరంతరం పోరాటం చేయడమే కాకుండా,న్యాయవాదులకు 365 రోజులు ఉచితంగా ఆన్లైన్ లో జూనియర్ సివిల్ జడ్జి,అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ తదితర పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న న్యాయవాదులకు శిక్షణ అందిస్తున్న ఏకైక న్యాయవాద సంస్థ ఐ.ఎల్.పి.ఏ నిలుస్తుందని, మహాత్మా జ్యోతిబా పూలే,డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ భావజాలాన్ని ఆదర్శంగా చేసుకొని సమానత్వం, సమన్యాయం, సామాజిక సాధికారత కోసం పాటు పడతామని, ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ను జిల్లాలో బలోపేతం చేయుటకు కృషి చేస్తానని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించి ప్రతీ ఒక్కరికీ రాజ్యాంగం పట్ల అవగాహన కల్పించడమే కాకుండా పూలే అంబేద్కర్ ఆలోచన విధానం, వారి భావజాలం పట్ల అవగాహన కల్పిస్తామని, చట్టాలు,హక్కుల పట్ల అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు.ఐ.ఎల్.పి.ఏ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ గా నియమితులైన యెర్రా కామేష్ ను న్యాయవాదులు జే.గోపికృష్ణ, భానుప్రియసాదిక్ పాషా, అంబటి రమేష్, ఎర్రపాటి కృష్ణ, మారపాక రమేష్ కుమార్, సమంత్ తదితరులు అభినందించారు.

# క్రీడల్లో గెలుపు ఓటమిలు సహజమే

### క్రీడల్లో తమ నైపుణ్యాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలి..

### సర్పంచ్ పూనెం కృష్ణ, క్రీడల జిల్లా అధికారి పరంధామ రెడ్డి భద్రాచల ఎంపీడీవో బొగ్గ నారాయణ




**భద్రాచలం ఆర్‌సి, సూర్య (మేజర్‌న్యూస్) :** -2025-2026 సంవత్సరానికి గాను రెండవ విడత సీఎం కప్ గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు నిర్వహించనున్న 29 క్రీడా అంశములపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ నేపథ్యంలో భద్రాచలం గ్రామ పంచాయితీ సర్పంచ్ పూనెం కృష్ణ, జిల్లా స్పోర్ట్స్ అధికారి పరంధామా రెడ్డి, భద్రాచలం ఎంపీడీవో బొగ్గ నారాయణ, భద్రాచలం ఎస్ హెచ్ ఓ రామకృష్ణ క్రీడా జ్యోతి ప్రజ్వాలనచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థినీ విధ్యార్థులను ఉద్దేశించి క్రీడలను స్ఫూర్తిగా తీసుకుని వారి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన క్రీడలను గ్రామ స్థాయి నుండి గ్లోబల్ స్థాయికి క్రీడాకారులు ఎదగాలని, క్రీడలలో గెలుపు ఓటమి లు సహజమని, క్రీడలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని కోరారు. ఉత్సాహవంతులైన క్రీడాకారులు ఆన్లైన్ లో నమోదు చేసుకోవడం కొరకు ఆన్లైన్ వెబ్సైట్ హెచ్ టిటి పిఎస్ ఎస్ ఏ టిజి. తెలంగాణ గౌట్. ఇన్ సీఎం కప్ లేదా క్యూఆర్ ఆన్లైన్ ద్వారా క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, మండల స్థాయిలో ఈనెల 17నుండి 31 వరకు క్రీడలు నిర్వహించుట జరుగుతుందని,ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి, నారాయణ మండల విద్యాశాఖ అధికారి టి.రమ, తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, ఎస్ హెచ్ ఓ రామ కృష్ణ, వార్డ్ సభ్యులు, అధికారులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# గ్రామీణ మహిళల రక్షణకు జెండర్ రిసోర్స్ సెంటర్లు కీలకం







డి.ఆర్.డి.ఓ. విద్యాచందన

### జి.ఆర్.సి.లపై జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం

**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్) -** గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు గృహహింస, లింగ వివక్ష, లైంగిక వేధింపులు, సామాజికఉఆర్థిక సమస్యలకు గురైనప్పుడు ఎవరిని ఆశ్రయించాలో తెలియక మౌనంగా భరించే పరిస్థితులను మార్చేందుకు జెండర్ రిసోర్స్ సెంటర్లు (జి.ఆర్.సి.) కీలకంగా ఉపయోగపడతాయని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (డి.ఆర్.డి.ఓ.) విద్యాచందన తెలిపారు. జి.ఆర్.సి.ల అమలుపై అవగాహన కల్పించేందుకు గురువారం ఐ.డి.ఓ.సి. సమావేశ మందిరంలో మండల సమాఖ్య పాలకవర్గ సభ్యులు, ఏపియంలు, సోషల్ యాక్షన్ కమిటీ సభ్యులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణను సెర్ఫ్ జెండర్ అడ్వైజర్, ట్రైనర్ జమున నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తొలి దశలో భద్రాచలం, మణుగూరు, సుజాతనగర్, లక్ష్మదేవిపల్లి మండలాలకు జెండర్ రిసోర్స్ సెంటర్లు మంజూరయ్యాయని డి.ఆర్.డి.ఓ. తెలిపారు. ఈ సెంటర్ల ద్వారా మహిళలపై జరుగుతున్న హింసకు అడ్డుకట్ట వేయడంతో పాటు, కుటుంబ వేధింపులు, సామాజిక వివక్షను ఎదుర్కొంటున్న మహిళలకు తక్షణ సహాయం అందించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. మహిళా హక్కులు, సంబంధిత చట్టాలపై అవగాహన కల్పించడం, మానసిక ఒత్తిడికి గురైన బాధితులకు నిపుణుల ద్వారా కౌన్సిలింగ్ సేవలు అందించడం జరుగుతుందని వివరించారు. ఈ సందర్భంగా డి.ఆర్.డి.ఓ. విద్యాచందన మాట్లాడుతూ, గ్రామ, మండల సమాఖ్య సంఘాల్లోని సభ్యులతో సామాజిక కార్యాచరణ కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గ్రామ స్థాయిలో ముగ్గురు, మండల స్థాయిలో ఐదుగురు చొప్పున సభ్యులతో ఈ కమిటీలు ఏర్పాటు చేయబడతాయని చెప్పారు. ఈ కమిటీ సభ్యులకు డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో జెండర్ రిసోర్స్ సెంటర్ల నిర్వహణపై ప్రత్యేక శిక్షణ అందిస్తామని తెలిపారు. జెండర్ రిసోర్స్ సెంటర్లలో ప్రతిరోజూ మహిళల సమస్యలను విని పరిష్కార మార్గాలు సూచిస్తారని, ప్రతి గురువారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జీఆర్‌సీ కేంద్రాల్లో కమిటీ సభ్యులు అందుబాటులో ఉంటారని తెలిపారు. అదేవిధంగా జీఆర్‌సీ కేంద్రాల వద్ద ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేసినట్లు చెప్పారు. డ్వాక్రా మహిళలు లింగ వివక్ష, లైంగిక వేధింపులు, సామాజిక, ఆర్థిక సమస్యలు ఎదుర్కొన్న సందర్భాల్లో ఇక్కడ ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. సామాజిక కార్యాచరణ కమిటీ సభ్యులు మహిళల సమస్యలను సానుభూతితో విని అవసరమైన సూచనలు, సలహాలు అందించడంతో పాటు, అర్హులైన మహిళలకు ప్రభుత్వ పథకాలు అందేలా చురుకైన పాత్ర పోషిస్తారని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డి.పి.ఓ.బి. అనూష, జెండర్ ట్రైనర్ జమున, సెర్ఫ్ జెండర్ డి.పి.యం.లింగయ్య గౌడ్, డిస్ట్రిక్ట్ మిషన్ కో ఆర్డినేటర్ రూప , మండల సమాఖ్య పాలకవర్గ సభ్యులు, సోషల్ యాక్షన్ కమిటీ సభ్యులు, ఏపియంలు, డి.ఆర్.డి.ఏ. హెచ్.డి. విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# వివేక వర్ధిని డిగ్రీ,పీజీ కళాశాలలో 3వ రోజుఎన్ ఎస్ఎస్ శీతాకాల శిబిరం

### ఎర్రగుంట లో ర్యాలీ






**పాల్వంచ,సూర్య (మేజర్‌న్యూస్)-** వివేకవర్ధిని డిగ్రీ, పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం మూడో రోజు జరిగింది. ఈ సందర్భంగా గురువారం ఎర్రగుంట గ్రామంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. జల సంరక్షణ...జన సంరక్షణ... మురికి నీరు వద్దు..మంచినీరు ముద్దు... స్వచ్ఛమైన నీరు... ఆరోగ్యానికి మేలు అంటూ ప్లే కార్డు పట్టుకొని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు నినాదాలు చేశారు. ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు ఇంటింటి సర్వే ద్వారాఆ గ్రామంలోని ఎల్.వి ప్రసాద్ ఆసుపత్రి వారు నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్ సరిగ్గా పనిచేయటం లేదని మంచి నీటికి అవస్థ పడుతున్నారని సర్వే ద్వారా తెలుసుకున్నారు. ఎన్ స్ఎస్ విభాగం వాటర్ ప్లాంట్ పర్యవేక్షకుడితో మాట్లాడి సమస్యను వారి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించి త్రాగు నీరు వచ్చే విధంగా కృషి చేశారు. వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్ళి మినరల్ వాటర్‌ను అందించి ప్లాంట్ పని చేస్తుందని సమాచారం ఇచ్చారు. ఈ పనికి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో భాగంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి ఏ. మల్లేష్, ఇన్చార్జి హరీష్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు డి. వెంకటేశ్వర రావు, అధ్యాపక బృందం, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం కప్ టార్చ్ ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని




**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** సీఎం కప్ సెకండ్ ఎడిషన్ టోర్నమెంట్లో భాగంగా జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో సీఎం కప్ టార్చ్ ర్యాలీని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు గురువారం ప్రారంభించారు. రాష్ట్ర క్రీడ ప్రాధికార సంస్థ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సెకండ్ ఎడిషన్ సీఎం కప్ టోర్నమెంట్లో భాగంగా జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి పరంధామ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం కప్ టార్చ్ ర్యాలీని పోస్ట్ ఆఫీస్ నుండి ప్రారంభమై బస్టాండ్ అమరవీరుల స్తూపం మీదుగా రైల్వే స్టేషన్ వరకు నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథులుగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు క్రీడల అభివృద్ధి కొరకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయి, జిల్లాస్థాయి క్రీడా పోటీలు నిర్వహించి, అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి రాష్ట్రస్థాయిలో జరుగు సీఎం కప్ పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. (44) క్రీడాంశాలలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణలో గ్రామస్థాయి క్రీడాకారులను రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చే విధంగా సీఎం కప్ క్రీడ పోటీలు నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. అలాగే తెలంగాణ క్రీడాకారులు ఒలంపిక్ స్థాయిలో పథకాలు గెలుపొందాలని ఉద్దేశంతోనే ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడా సంఘాల ప్రతినిధులు యుగంధర్ రెడ్డి, వెంకటేశ్వరరావు, మహీధర్, కాశీ హుస్సేన్, జాన్సన్ డేవిడ్ (బాబు), రమేష్, బాబ్జి, స్వాతిముత్యం, మొగిలి, రఘు, కోచ్ లు డానియల్, కళ్యాణి, మల్లికార్జున్, నాగేందర్, తిరుమలరావు, లక్ష్మయ్య, యువతి యువకులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ క్రీడలకు ధరఖాస్తు చేసుకోవాలి



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-** యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 17 నుంచి ఫిబ్రవరి 14 వరకు నిర్వహించనున్న సీఎం కప్ 2026 పోటీలకు ఆసక్తిగల యువతీ, యువకులు ధరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ బాలరాజు,ఎంఈఓ పార్వతమ్మ తెలిపారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు నాలుగు దశల్లో పోటీలు జరుగుతాయన్నారు. గ్రామస్థాయిలో ఈ నెల 17 నుంచి 22 వరకు, మండల స్థాయిలో ఈనెల 28 నుంచి 31వరకు, నియోజకవర్గ స్థాయిలో ఫిబ్రవరి 3 నుంచి 7వరకు, జిల్లా స్థాయిలో ఫిబ్రవరి 10 నుంచి 14 వరకు పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. అసక్తిగల వారు రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (ఎస్ఏటీజీ) వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# ఉపాధి కావాలి శ్రమకు గౌరవం దక్కాలి ప్రజల హక్కులు బ్రతకాలి

### జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్చి,నీరుగార్చే కుట్ర చేస్తున్నారు..

### కాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా ఇన్చార్జి చింతిరాల అరుణ్ రాజ్..



**భద్రాచలం ఆర్సి, సూర్య (మేజర్ న్యూస్) -** ఉపాధి హామీ పథకం ఫలాలు పేదలకు అందకుండా చేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకున్నారని యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా భద్రాద్రి జిల్లా కోఆర్డినేటర్ చింతిరాల అరుణ్ రాజ్ అన్నారు.దేశ స్వాతంత్రం కోసం తన జీవితాన్ని త్యాగం చేసి, ప్రపంచంలోనే భారతదేశం ఒక గొప్ప శక్తిగా ఎదగడానికి కారణమైన మహాత్మా గాంధీ పేరును జాతీయ ఉపాధి హామీ పథకం నుండి తొలగించాలి అనుకోవడం దురదృష్టకరం.ఈ పథకం ద్వారా పేద ప్రజల కడుపు నిండుతుంటే ఓర్చుకోలేని బీజేపీ తీరుపై, ప్రజలంతా ఐక్యంగా పోరాటానికి సిద్ధమవుతున్నారు. గతంలో రైతులపై తీసుకొచ్చిన మూడు నల్ల చట్టాలను ఏ విధంగా వెనక్కి తీసుకున్నారో, ఇప్పుడు మహాత్మా గాంధీ పేరుతోనే ఈ పథకాన్ని కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రజా బాట ద్వారా విద్యుత్ సమస్యలు పరిష్కారం

### భద్రాచలం విద్యుత్ శాఖ డిఈ జీవన్ కుమార్




**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) –** ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజాబాట కార్యక్రమం ద్వారా విద్యుత్ సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని భద్రాచలం విద్యుత్ శాఖ డిఈ జీవన్ కుమార్ అన్నారు. గురువారం సోంపల్లి, బుడ్డగూడెం గ్రామాల్లో ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల నుండి సామాన్య ప్రజల వరకు ఎటువంటి విద్యుత్ సమస్యలు లేకుండా ఉండేందుకు ప్రజా బాట కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందన్నారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యుత్ సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించడం జరుగుతుందన్నారు. తక్షణ చర్యల్లో భాగంగా బుడ్డగూడెం గ్రామంలో ట్రాన్స్ఫార్మర్,విద్యుత్ తీగలు సరి చేయడం జరిగిందన్నారు.అదేవిధంగా గ్రామంలోని కొంతమంది గృహాలకు విద్యుత్ వైర్లు సక్రమంగా లేకపోవడంతో దీని ద్వారా కరెంటు సక్రమంగా రాదని గ్రామస్తులకు అవగాహన కల్పించామని తెలిపారు. సోంపల్లి గ్రామంలోని బీసీ కాలనీలో ట్రాన్స్ఫారం కావాలని గ్రామస్తులు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని వ్యవసాయ రంగానికి ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం విద్యుత్ శాఖ ఏడి లక్ష్మనరసింహారావు, లైన్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ సోంపల్లి పంచాయతీ సర్పంచ్ తాటి లక్ష్మి,ఉప సర్పంచ్ పండగ సౌజన్య, మాజీ సర్పంచ్ తాటి వీరాంజనేయులు, పండగ వెంకటేశ్వర్లు (చెన్నం) వార్డ్ నెంబర్లు తిరుపతి, రవి,విద్యుత్ శాఖ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# కోలాహలంగా.. కబడ్డీ పోటీలు











### బయ్యారంలో పండుగ వాతావరణం

### ఏర్పాట్లను పర్యవేక్షణలో పి డి వీరన్న,వాసిరెడ్డి నరేశ్

**మణుగూరు ఆర్ సి/పినపాక,సూర్య (మేజర్ న్యూస్) –** ఏడూళ్ల బయ్యారం గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఐదు రోజులపాటు జరిగే జాతీయ స్థాయి అండర్-17 కబడ్డీ పోటీలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. రెండో రోజు గురువారం కబడ్డీ పోటీలు కోలాహలంగా కొనసాగుతున్నాయి. రెండో రోజు ఉదయం మ్యాచ్ లను కంది ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్ కంది సుబ్బారెడ్డి వారి కుమారుడు కంది భరత్ రెడ్డి ప్రారంభించారు. ఉదయం జరిగిన కబడ్డీ పోటీల్లో తెలంగాణ జట్టు, తమిళనాడు ల మధ్య జరిగిన మ్యాచ్ నువ్వానేనా అన్నట్లుగా సాగింది.చివరకు చెమటోడ్చిన మన రాష్ట్ర జట్టు విజయం సాధించింది. మధ్యాహ్నం సెషన్లో జెడ్పీ సి ఈ ఓ నాగలక్ష్మ మ్యాచ్ లను ప్రారంభించారు. హర్యానా జట్టు కె వి ఎస్ పై భారీ విజయం సాధించింది. జాతీయ స్థాయి నుండి 33 జట్లు పాల్గొంటున్న ఈ పోటీల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఎప్పటికప్పుడు పర్యవేక్షస్తున్నారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి వాసిరెడ్డి నరేశ్,పి.డి వీరన్నలు పరిశీలిస్తున్నారు. అలాగే పోటీల వద్ద డిఎస్పీ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సిఐ వెంకటేశ్వరరావు, ఎస్సై సురేష్ ల నేతృత్వంలో పోలీసు సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చేశారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల భాగస్వామ్యం అవసరం




### సంగం వెంకట పుల్లయ్య, మోటార్ వాహనాల తనిఖీ అధికారి

**భద్రాచలం ఆర్సి, సూర్య (మేజర్న్యూస్)–** రోడ్డు ప్రమాదాలను సమర్థవంతంగా అరికట్టాలంటే రవాణా శాఖ అధికారుల చర్యలతో పాటు ప్రజల బాధ్యతాయుతమైన భాగస్వామ్యం ఎంతో అవసరమని భద్రాచలం మోటార్ వాహనాల తనిఖీ అధికారి సంగం వెంకట పుల్లయ్య అన్నారు.జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు 2026లో భాగంగా, గురువారం భద్రాచలం రవాణా శాఖ కార్యాలయంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్యాలయానికి వివిధ సేవల నిమిత్తం వచ్చిన దరఖాస్తుదారులు, వాహనదారులు, సాధారణ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలనిఅయన సూచించారు. అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలు రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా మారుతున్నాయని స్పష్టం చేశారు.ప్రమాదం జరిగిన వెంటనే బాధితులకు సహాయం చేసే గుడ్ సమారిటన్ లను గుర్తించి, ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తేనే ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చని ఆయన పేర్కొన్నారు.ఈ అవగాహన కార్యక్రమం ప్రజల్లో రోడ్డు భద్రతపై జాగ్రత్తను పెంపొందించడంలో కీలకంగా నిలిచిందని తెలిపారు.



### పొల్యూషన్ సర్టిఫికెట్లు, రిజిస్ట్రేషన్ నెంబర్ ప్లేట్లు, బ్లాక్ ఫిల్మ్సపై స్పెషల్ డ్రైవ్

భద్రాచలంలోని కూనవరం రోడ్డులో వాహనాల తనిఖీ కార్యక్రమం (స్పెషల్ డ్రైవ్) నిర్వహించడం జరిగింది.ఈ తనిఖీల్లో నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఒక వాహనాన్ని సీజ్ చేయడం జరిగింది. వాహనాల రిజిస్ట్రేషన్ నెంబర్ ప్లేట్లు మోటార్ వాహనాల చట్టం (మోటార్ వెహికల్ యాక్ట్ ) ప్రకారం తప్పనిసరిగా ఉండాలని, అలాగే పొల్యూషన్ సర్టిఫికెట్ లేకపోవడం, బ్లాక్ ఫిల్మ్ వినియోగం వంటి ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎం.వి.ఐ. సంగం వెంకట పుల్లయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమములో కానిస్టేబుల్ శివయ్య సిబ్బంది భీముడు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదంలో మరణించిన కుటుంబానికి నష్ట పరిహారం అందజేత



**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్) –** అశ్వారావుపేట గ్రామానికి చెందిన జుజుమ్, బంగారాజు 2023 సంవత్సరం లో కార్ వాషింగ్ సెంటర్లో ప్రమాదవాసత్తు విద్యుత్ ఘాతానికి గురి అయినా వారి కుటుంబానికి తెలంగాణా ఉత్తర విద్యుత్ సంస్థ ద్వారా ఒక్కొక్కరికి రూ 5 లక్షలు మొత్తం రూ 10 లక్షలు నష్ట పరిహారంగా అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చేతిలు మీదుగా అందచేశారు.గడిచిన సం.లో విద్యుత్ ప్రమాదాల ద్వారా మరణించిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 5,లక్షల చొప్పున 4 కుటుంబాలకు రూ 20లక్షలు ఇవ్వడం జరిగిందని ఏడిఇ బి వెంకటరత్నం తెలిపారు.విద్యుత్ వినియోగదారులు ప్రమాదాలకు గురి కాకుండా ఉండాలని ఏడిఈ వెంకటరత్నం కొన్ని ముఖ్యమైన సూచనలు చేశారు. ముఖ్యంగా అశ్వారావుపేట, దమ్మపేట మండలాల పరిధిలో పామ్ ఆయిల్ తోటలలో పనిచేసేటప్పుడు గెలలు కోసేటప్పుడు విద్యుత్ లైన్స్తో జాగ్రత్తగా ఉండాలని, నాణ్యమైన ఐఎస్ఐ మార్క్ కలిగిన విద్యుత్ పరికరాలనే వినియోగించాలని, ఉతికిన బట్టలు అరబెట్టుకోడానికి ఐరన్ తీగకి బదులుగా నైలాన్ దారంను వాడుకోవాలని, రైతుల స్టార్టర్స్, మోటార్ పంపుసెట్ లను ఎర్తింగ్ చేసుకోవాలని, పశువుల్ని లైన్స్ కింద, ట్రాన్స్ఫార్మర్స్ దగ్గరలో ఉంచకూడదని,ఎక్కడైనా విద్యుత్ లైన్స్ తెగిపడిన, కరెంట్ స్తంభాలు విరిగిపడినట్లు గుర్తించినా వెంటనే విద్యుత్ సిబ్బందికి గాని, తెలంగాణ ఉత్తర విద్యుత్ సంస్థ టోల్ ఫ్రీ నెంబర్1912 కి కాల్ చేయాలని తద్వారా వినియోగదారులు ప్రమాద రహిత విద్యుత్ను పొందాలని డిఈపి ఎస్ విఎస్ నందయ్య, ఏడిఇ బి వెంకటరత్నం సూచించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట ఏఈ వెంకటేశ్వర్లు, సబ్ ఇంజనీర్లు కే విజయ్ క్రిష్ణ, ఎం. శివ శంకర్,ఇతర విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం 09 జనవరి 2026

# మహిళా సాధికారతే లక్ష్యంగా ముందుకు సాగాలి

## – యస్.బి.ఐ.టి కళాశాల మహిళా సదస్సులో వక్తల సూచనలు





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
స్థానిక స్వర్ణభారతి ఇంజనీరింగ్ అటానమస్ కళాశాలలో జరిగిన విద్యార్థినుల సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐద్వా రాష్ట్ర కోశాధికారి యస్. పుణ్యవతి మాట్లాడుతూ గత తరంతో పోలిస్తే నేటి తరం మహిళలు పలు శాస్త్రీయ విజ్ఞాన, పారిశ్రామిక, క్రీడా మరియు పాలనా రంగాలలో రాణిస్తున్నారని, ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ వంటి కీలక కార్యక్రమాలలో కూడా తమ సామర్థ్యం, నాయకత్వం మరియు దేశ భక్తిని నిరూపించారని తెలిపారు. కావున అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా సద్వినియోగించుకొంటూ నైపుణ్యాలను పెంపొందించుకుంటూ వ్యక్తిగతంగా ఎదగటమే కాకుండా మహిళలపై జరిగే దాడులను ధైర్యంగా ఎదుర్కోవాలని, స్వ శక్తిని పెంపొందింప చేసుకొని ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేసి సమాజ మరియు దేశ అభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషించాలని తెలిపారు. స్త్రీ కొత్తగా బలమైన శక్తిగా మారాల్సిన అవసరం లేదని, స్త్రీ అంటేనే శక్తి అని, మారాల్సింది వారి ఆలోచనా విధానమని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. అవకాశాల కోసం ఎదురు చూసే బదులు అవకాశాలను కల్పించే స్థాయికి స్త్రీ ఎదిగిందని అభిప్రాయపడ్డారు. గత తరంలో కేవలం ఇంటికే పరిమితమైన మహిళలు నేడు అంతరిక్షంలో సైతం తమ స్థానాన్ని నిలబెట్టుకున్నారని, భవిష్యత్తు స్త్రీలదేనని, మహిళలు లేని రంగమే లేదని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి అభిప్రాయపడ్డారు. కుటుంబం అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుందని, కుటుంబ భాద్యత స్త్రీ పై ఉండటం మహిళల ప్రాధాన్యతను సూచిస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. రాజ్ కుమార్. తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థినులు, మహిళా అధ్యాపకులు, విభాగ అధిపతులు డా౹౹ కె. స్ఫూర్తి, డా. సుప్రియ మీనన్, డా. పద్మావతి, డా. యోజన, కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# చైల్డ్ పోర్నోగ్రఫీ కేసులో వ్యక్తిని అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**
సోషల్ మీడియాలో చిన్న పిల్లల అశ్లీల ( చైల్డ్ పోర్నోగ్రఫీ) వీడియోలను చూసి షేర్ చేసిన కేసులో ఒక వ్యక్తిని ఖమ్మంలో అరెస్ట్ చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఈ కేసు వివరాలకు వెళ్తే ం+జూదీ,చీజ్రా మరియు చీజవీజుజ,(నేషనల్ సెంటర్ ఫర్ మిస్సింగ్ అండ్ ఎక్స్ప్లోయిటెడ్ చిల్డ్రన్ ) ఆధ్వర్యంలో సోషల్ మీడియాలలో జరిగే మానిటరింగ్ లో భాగంగా ఫేసుబుక్ లో చైల్డ్ పోర్నోగ్రఫీ చూసి, షేర్ చేసిన కేసులో జూజూవీ (చైల్డ్ సెక్సువల్ ఎక్స్ప్లోయితతిన్ అండ్ అబ్యూస్ మెటీరియల్) కంటెంట్ ఆధారంగా నమోదు చేసిన కేసులో భాగంగా ఎ.నిరంజన్ కుమార్, 40 సం,రాల వ్యక్తిని ఖమ్మంలో అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఆన్లైన్లో గాని, ఇంటర్నెట్లలో గాని, సోషల్ మీడియాలో గాని ఎవరైనా చైల్డ్ పోర్నోగ్రఫీ గురించి సెర్చ్ చేసిన గాని , చూసినా గాని, షేర్ చేసిన గాని, చట్ట ప్రకారం నేరస్తులు అవుతారని తెలిపారు. ఈ కేసును దర్యాప్తు చేసిన సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ డిఎస్పీ ఫణిందర్, ఇన్స్పెక్టర్ ఖ.నరేష్, ఎస్ఐలు రంజిత్ కుమార్, విజయకుమార్, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

# టియు డబ్ల్యూ జే (ఐ జేయు)మండల మహాసభను జయప్రదం చేయండి

## –యూనియన్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏపూరి, కొత్తూరి. శ్రీనివాసరావు



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణిటకారేపల్లి జనవరి 8ఊమండల కేంద్రంలోని సింగరేణి కమ్యూనిటీ హాల్లో( గంగమ్మ తల్లి గుడి పక్కన)శుక్రవారం జరిగే టి యు డబ్ల్యూ జే (ఐ జే యు)మండల మహాసభను జయప్రదం చేయాలని యూనియన్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏపూరి లక్ష్మనారాయణ, కొత్తూరి శ్రీనివాస్ లు కోరారు. కారేపల్లి మండల కేంద్రంలో గురువారం వారు మాట్లాడుతూ ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా టి యు డబ్ల్యు జే (ఐ జే యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ , యూనియన్ జిల్లాఅధ్యక్షులుఏనుగువెంకటేశ్వర్లు, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శిమైసా పాపారావు ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులుమాటేటి వేణుగోపాల్ , టి యు డబ్ల్యూ జే (ఐ జేయు) జిల్లా ఉపాధ్యక్షులు తాతా శ్రీనివాసరావు లు పాల్గొంటారని తెలిపారు. యూనియన్ సభ్యులందరూ హాజరై, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం : ఎస్సై జగదీష్




**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**
రోడ్డు నిబంధనలను పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని తిరుమలాయపాలెం ఎస్ఐ జగదీష్ అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలోని ఆర్టీసీ డ్రైవర్లకు ఆటో డ్రైవర్లకు, ద్విచక్ర వాహనదారులకు రోడ్డు భద్రతపై తిరుమలయపాలెం పోలీసులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ..రోడ్డు భద్రతపై అవగాహన అత్యంత ముఖ్యమైన అంశమని, ఒక్క క్షణం అజాగ్రత్త, నిర్లక్ష్యమే రోడ్డు ప్రమాదానికి కారణమై ప్రాణం తీస్తుందని అన్నారు. రోడ్డు ప్రమాదాలు కుటుంబాలను నాశనం చేస్తున్నాయని పేర్కొన్నారు. అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ ధరించకపోవడం, సీట్బెల్ట్ పెట్టుకోకపోవడం లాంటివి ట్రాఫిక్ ఉల్లంఘనలేనని తెలిపారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని,ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను వెంట తీసుకెళ్లాలన్నారు. కండిషన్లో ఉన్న వాహనాలనే డ్రైవ్ చేయాలన్నారు. మద్యం సేవించడం, సెల్ఫోన్ చూడడం, నిద్రలేమి వంటి కారణాలతో డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నఅబశ్రీశ్రీట్లు వెల్లఅబశ్రీశ్రీడించారు.

# హమాలీ కార్మికులందరికీ వెల్ఫేర్ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలి



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**
గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ హమాలీ కార్మికులందరికీ మేం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో హమిలీ కార్మికులందరికీ వెల్ఫేర్ బోర్డ్ ఏర్పాటు చేసి సమగ్ర చట్టం చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చి ఆమె ఇవ్వడం జరిగింది కానీ కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటినప్పటికీ అమాలీ కార్మికులకు ఇచ్చిన హామీని అమలు చేయలేదు కావున హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఖమ్మం అర్బన్ తాసిల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఎఎంసి కూరగాయల మార్కెట్ నందు విస్తృతంగా ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటి జిల్లా నాయకులు బోడపట్ల సుదర్శన్ సిఐటియు టూ టౌన్ కన్వీనర్ ఏఎం రెడ్డి. ఏఎంసీ కూరగాయల మార్కెట్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు గొడుగు సైదులు మేడబోయిన సీతయ్య నాయకులు వేముల సత్యనారాయణ ఆవుల వెంకటేశ్వర్లు బరిగె బీరప్ప శనగరపు శ్రీనివాస్ రామకృష్ణ నరసింహ పాల్గొన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు

## – మంత్రితనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ నూతన సంవత్సర –2026 శుభాకాంక్షలు తెలిపిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వాలబోయిన వెంకటేశ్వర్లు.

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**
దయం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికిరణం తుమ్మల నాగేశ్వరావు గారు క్యాంపు కార్యాలయంలో మంత్రి తనయుడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర–2026 శుభాకాంక్షలు తెలియపరచిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వాలబోయిన వెంకటేశ్వర్లు. పాల్గొన్న 58వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్నేన జగన్, ముత్యం సూర్య ఉన్నారు.



## గ్రావెల్ తరలిస్తున్న రెండు టిప్పర్ల పట్టివేత : టాస్క్ ఫోర్స్ ఏసీపీ

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
వైరా మండలంలోని రెబ్బవరం గ్రామంలో అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న రెండు టిప్పర్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకొని తదుపరి చర్యల నిమిత్తం వైరా పోలీస్ స్టేషన్ లో అప్పగించినట్లు టాస్క్ ఫోర్స్ ఏసీపీ సత్యనారాయణ తెలిపారు. అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్నారని అందిన విశ్వసనీయ సమాచార మేరకు దాడులు నిర్వహించి పట్టుకోవడం జరిగిందని తెలిపారు.

**నిందితుల పేర్లు:**
1) గుంపిడి సురేష్, టిప్పర్ డ్రైవర్, (ఇల్లందు),2) పిల్లలమర్రి రాంబాబు, టిప్పర్ యజమాని (ఏన్కూర్),3) అడప మహేష్, టిప్పర్ డ్రైవర్, యజమాని (ముదిగొండ)

## సారథి నగర్ లో మృతి చెందిన లిమ్మతదేహాలకు నివాళులర్పించిన

**- తోట రామారావు**



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**
సారధి నగర్ ప్రాంత నివాసితులైన బైరి కమల గురు వారం ఉదయం అనారోగ్యంతో మృతి చెంది నారు . ఆమె కొడుకులు శ్రీమన్నారాయణ కిరణ్,ఉన్నారు. సమాచారం అందుకున్న బి ఆర్ స్ నాయకులు తోట రామారావు వారికి ఉన్న స్నేహబంధంతో వెనువెంటనే వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మృతురాలి పార్థివ దేహం పై పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సారధి నగర్ బి ఆర్ ఎస్ నాయకులు తోట రమేష్, వంగాల వెంకట్, చేతి కృష్ణ, బాబా, కిషన్ నాయక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరెంపుల గ్రామపంచాయతీలో రైతులకు యూరియా పంపిణీ

**- సర్పంచ్ బండి సతీష్**





**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:** ఖమ్మం రూరల్ పరిధిలోని ఆరెంపుల గ్రామపంచాయతీలో రైతులు యాసంగి మొక్కజొన్న, వరి పంటలకు అవసరమైన యూరియాను పంపిణీ చేస్తున్నారు. స్థానిక సర్పంచ్ బండి సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. రైతులు అధైర్య పడవలసిన అవసరం లేదని తెలిపారు. రైతన్నలకు నేనున్నా ఎలాంటి కష్టం వచ్చినా యోగక్షమాలు తెలుసుకొని తీరుస్తానని తెలియజేస్తున్న సర్పంచ్ బండి సతీష్. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ ఏవో ఉమా నాగేష్ పాల్గొన్నారు.

## ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు - 2026

**-తేదీ : 12-01-2026, సోమవారం**
**-సమయం : ఉదయం 09:00 గంటల నుండి**
**-వేదిక : వరంగల్ క్రాస్ రోడ్డు, ఏదులాపురం**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**
ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 32 వార్డుల ఆడపడుచులకు సాదర ఆహ్వానం! సంక్రాంతి పండుగ పురస్కరించుకుని మన సంప్రదా యాలను చాటిచెప్పేలా ముగ్గుల పోటీలు నిర్వహించబడుతున్నాయి .విజేతలకు మన ప్రియతమ నాయకులు, తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేతుల మీదుగా నగదు బహుమతులు అందజేయబడును.

**నగదు బహుమతుల వివరాలు:**
మొదటి బహుమతి: రూ. 30,000/-, రెండవ బహుమతి: రూ. 25,000/-, మూడవ బహుమతి: రూ. 20,000/-, నాల్గవ బహుమతి: రూ. 15,000/-, ఐదవ బహుమతి: రూ. 10,000/-

**6 నుండి 10 వరకు: రూ. 5,000/- (ఒక్కొక్కరికి)**

గమనిక: పోటీలో పాల్గొన్న ప్రతీ మహిళకు కన్సోలేషన్ బహుమతి ఇవ్వబడును. పేర్లు నమోదు మరియు ఇతర వివరాలకు సంప్రదించండి, 9866562957, 9505439896, 9848496690, 7799632 350, ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కమిటీ.

## ఉపేందర్ మరణం ప్రజాపోరాటాలకు తీరని లోటు..

**-సీపీఐ ఎంఎల్ ప్రజాపందా మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు..**





**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
సీపీఐ ఎంఎల్ ప్రజాపందా ఖమ్మం రూరల్ మండల కమిటీ సభ్యుడు తోకల ఉపేందర్ మరణం ప్రజా పోరాటాలకు తీరని లోటు అని ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. గురువారం మండల పరిధిలోని ఎం వెంకటాయపాలెం గ్రామంలో తోకల ఉపేందర్ సంస్మరణ సభను స్థానిక గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ కార్యదర్శి బాలిన యాదగిరి అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్య అతిధిగా హాజరైన పోటు రంగారావు మాట్లాడుతూ... ఆది నుంచి కమ్యూనిస్ట్ విప్లవ పార్టీలు అనేక నిర్బంధాలను ఎదుర్కొంటూ వస్తున్నాయని వ్యాఖ్యానించారు. దేశంలో, రాష్ట్రం లో పాలక ప్రభుత్వాలు పెట్టుబడిదారులు, కార్పొరేట్ల సేవలో తరిస్తున్నాయని దుయ్యబట్టారు. వారి అరాచకాలను ప్రశ్నించే శక్తులపై అక్రమ కేసులు బనాయించడం, ఎంకౌంటర్ల పేరుతో హత్యలు చేయడం రివాజుగా మారిందని విమర్శించారు. ఇలాంటి నేపధ్యంలో అనేక నిర్బంధాలను ఎదుర్కొని విప్లవ పార్టీ ఆశయాలను, సిద్ధాంతాలను నమ్మి ఉద్యమాల్లో అంకిత భావంతో పని చేయడం ఆశామాషీ వ్యవహారం కాదన్నారు. ఎన్ని నిర్బంధాలు ఎదురైనప్పటికి పార్టీ ప్రయోజనాలే ముఖ్యంగా తోకల ఉపేందర్ కడవరకు పని చేశాడని, ఆయన ఆశయాలకు అనుగుణంగా మాస్ లైన్ శ్రేణులు ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. తొలుత పోటు రంగారావు పార్టీ నాయకులతో కలిసి ఉపేందర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.
కార్యక్రమంలో ఆపార్టీ రాష్ట్ర, జిల్లా, డివిజన్, మండల స్థాయి నాయకులు గుర్రం అచ్చయ్య, గోకినపల్లి వెంకటేశ్వరరావు, బందెల వెంకయ్య, మలీదు నాగేశ్వరరావు, కొయ్యల శ్రీనివాస్, కుర్ర వెంకన్న, రెంటాల యాదగిరి, యండపల్లి ఉపేందర్, ఎంవీ పాలెం గ్రామ సర్పంచ్ ఎగినాటి విజయ్ కుమార్, సీపీఐ జిల్లా నాయకుడు నాయకులు అజ్మీరా రామ్మూర్తి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు రామగిరి వెంకన్న, తుమ్మల సురేష్, దొండేటి సత్యం, మండటి వెంకటరమణ, శీలం శ్రీనివాస్, మాస్ లైన్ వార్డు మెంబర్లు పాల్గొన్నారు..

## పోస్ట్ ఆఫీస్ బ్రాంచ్ ఏర్పాటు చేయాలని వినతి



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డులో పోస్ట్ ఆఫీస్ బ్రాంచ్ ఏర్పా టు చేయాలని స్థానిక సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పోస్టల్ సూపరిండెంట్ వీరభద్ర స్వామికి వినతి పత్రాన్ని ఖమ్మం నగరంలోని ప్రధాన బ్రాంచ్ లో గురువారం అందజేశారు. దీనిని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ సూచనల మేరకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్, వెంపటి సురేందర్, మున్సిపాలిటీ నాయకులు అశోక్ రెడ్డి, రెబగొండ్ల గోపి పాల్గొన్నారు.

## రేషన్ షాపుకు అందని బియ్యం, పడిగాపులు గాస్తున్న జనం



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఖమ్మం రూరల్ మండలంలో వరంగల్ క్రాస్ రోడ్ లోని రేషన్ దుకాణం నందు మొదటివారం నుండి బియ్యం పంపిణీ చేయడం జరుగుతుంది. వచ్చిన రేషన్ అయిపోవడంతో... ఒకరోజు విరామం తర్వాత రేషన్ డీలర్ బియ్యం ఇస్తున్నామని ప్రచారం చేయడం జరిగింది. విషయం తెలుసుకున్న లబ్ధిదారులు ఉదయం 9 గంటల నుండి వరుస క్రమంలో సాయంత్రం ఐదు సాయంత్రం 5:30 నిమిషాల వరకు ఎదురు చూసి విసిగిపోయిన జనం. బియ్యం ఇవ్వరని గ్రహించి బియ్యం తీసుకెళ్లడానికి ఆటోలను సైతం కిరాయికి మాట్లాడుకుని వచ్చి అసహనానికి గురై వెనుతిరిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి సన్న బియ్యం తినే భాగ్యం కలిగిందని ఇలా ప్రజల ఆకలితో చలగాటం ఆడే డీలర్ వల్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని ప్రజలు మండిపడుతున్నారు. ఇట్టి విషయంపై అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు వాపోతున్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం 09 జనవరి 2026

# దివ్యాంగుల అభ్యున్నతికి పటిష్ట కార్యాచరణ అమలు.....

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
-అర్హులైన దివ్యాంగులకు పారదర్శకంగా సదరం సర్టిఫికెట్ జారీ
-బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీకి కట్టుదిట్టమైన చర్యలు
-అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

జిల్లాలో దివ్యాంగుల అభ్యున్నతికి పటిష్ట కార్యాచరణ అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని గురువారం కలెక్టరేట్ లో నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల కారణంగా నెలరోజులు ఆలస్యంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నామని అన్నారు. దివ్యాంగుల సంక్షమ కార్యక్రమాల అమలులో ఖమ్మం జిల్లా యంత్రాంగం ముందంజలో ఉంటుందని అన్నారు.దివ్యాంగుల వివాహ ప్రోత్సాహకం సంబంధించి ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని, జిల్లాలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన దివ్యాంగ జంటలకు సంబంధిత వివాహ ప్రోత్సాహకం త్వరగా అందేలా చూడాలని అన్నారు. స్కాలర్ షిప్, దివ్యాంగులకు అవసరమైన పరికరాల పంపిణీలో లేవనెత్తిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అర్హులైన దివ్యాంగులందరికి పారదర్శకంగా సదరం సర్టిఫికెట్ అందించేలా చర్యలు తీసుకున్నామని, అర్హులకు అందేలా సదరం సర్టిఫికెట్ జారీ అంశాన్ని ర్యాండంగా చెక్ చేస్తామని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో కంటి చూపు సమస్య వల్ల బిడ్డను పాఠశాలకు పంపడం లేదని ఒక దరఖాస్తు వచ్చిందని, ఖమ్మం జిల్లాలో కంటిచూపు సమస్య ఉన్న పిల్లల కోసం ప్రత్యేకంగా పాఠశాల ఏర్పాటుకు చర్యలు చేపట్టామని, త్వరలోనే దీనిని ప్రారంభిస్తామని కలెక్టర్ తెలిపారు. వీధి వ్యాపారాల్లో దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలకు ఆదేశాలు జారీ చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులలో దివ్యాంగులకు 5 శాతం అమలు అయ్యేలా చర్యలు చేపట్టామని అన్నారు. దివ్యాంగులకు ఆత్మ గౌరవ భవనం మంత్రి అనుమతితో త్వరలో భూ కేటాయింపులు చేస్తామని అన్నారు. నూతన మీ-సేవా కేంద్రాల ఏర్పాటులో దివ్యాంగులకు 5 శాతం అందేలా చూస్తామని, కేంద్ర ప్రభుత్వం అమలు చేసే వివిధ పథకాలను కూడా పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. హైదరాబాద్ కలెక్టర్ గా పని చేస్తున్న సమయంలో తాను బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేశానని అన్నారు. ఖమ్మం జిల్లాలో కూడా నిబంధనల





ప్రకారం బ్యాక్ లాగ్ పోస్టులు పారదర్శకంగా భర్తీ చేసేందుకు త్వరలోనే చర్యలు తీసుకుంటామని అన్నారు. దివ్యాంగ క్రీడా పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కలెక్టర్ అభినందనలు తెలిపారు.లిదివ్యాంగ ఉద్యోగుల సంఘం ప్రతినిదులు మాట్లాడుతూ దివ్యాంగుల కోసం ఆత్మ గౌరవం భవనం కేటాయింపు చేయాలని అన్నారు. దివ్యాంగులకు రవాణా నిమిత్తం వాహనాల రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్ జారీ లో సమ స్యలు రాకుండా చూడాలని కోరారు. విద్యా శాఖలో నూతనంగా ప్రారంభించిన ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అద్భుతంగా పని చేస్తుందని, దీనిని అద్భుతంగా రూపొందించినందుకు జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జిల్లా స్థాయి ఆటల పోటీలలో పాల్గొని మొదటి, రెండవ స్థానంలో నిలిచిన దివ్యాంగులకు బహుమతులు, సర్టిఫికెట్లను అందజేసి దివ్యాంగులతో కలిసి జిల్లా కలెక్టర్ కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షమ అధికారిణి విజేత, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ. డా. వేణుమాధవ్, డి.హెచ్.ఈ.డబ్ల్యూ సమీన్, దివ్యాంగ సంఘ ప్రతినిధులు, స్వచ్ఛంధ సంఘ సభ్యులు, దివ్యాంగులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 10 వేల 552 మెట్రిక్ టన్నుల యూరియా లభ్యత...

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
-యూరియా స్టాక్ పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్







**ఖమ్మం (సూర్య బ్యూరో):**

జిల్లాలో ప్రస్తుతం 10 వేల 552 మెట్రిక్ టన్నుల యూరియా లభ్యత ఉందని, యూరియా కొరత జిల్లాలో లేదని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.రైతులకు సకాలంలో యూరియా పంపిణీ చేసేందుకు అన్ని మండలాల్లో సమగ్ర చర్యలు చేపట్టామని, మార్క్ ఫెడ్ ద్వారా యూరియా నిల్వలను ప్యాక్స్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు), ప్రైవేట్ డీలర్లకు అందుబాటులోకి తీసుకొని రావడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు.ప్రస్తుతం మన ఖమ్మం జిల్లాలో 10 వేల 552 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, ఇప్పటివరకు రైతులకు 29 వేల 178 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసినట్లు కలెక్టర్ తెలిపారు. యూరియా పంపిణీ సంబంధిత అంశాలలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, జిల్లా యంత్రాగం, జిల్లా వ్యవసాయ శాఖ యూరియా సరఫరాను నిరంతరం పర్యవేక్షస్తోందని, ఎటువంటి సమస్యలు ఉన్నా మీ మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మండలంలో అంగన్‌వాడీ చిన్నారులకు యూనిఫాం పంపిణి...

-ఘనంగా సీమంతం, అన్నప్రాసన వేడుకలు...





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి జనవరి 8ఊసింగరేణి మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలల్లో గురువారం ప్రీ స్కూల్ చిన్నారులకు యూనిఫాం లను అందజేశారు.పోలంపల్లి,వెంకిట్యాతండా,మొట్లగూడెం,పంతులానాయక్‌తండా చీమలపాడు కేంద్రాలలో నిర్వహించిన వేడుకలలో సర్పంచ్‌లు ధారావత్ హేమలతబాలాజీ, బానోత్ భూలి,పొందుగు పెంటయ్య,బానోత్ ప్రియాంకకుమార్, మాలోత్ లలిత లు చిన్నారులకు యూనిఫాం అందజేశారు.గర్భిణీలకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన వేడుకలను సాంప్రదాయకంగా నిర్వహించారు. ఈసందర్బంగా పోషకాహారంఅవశ్యకతను వివరించారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్‌లు తాటి రామారావు,దొనకొండ సునిత, గుజ్జర్లపుడి స్వాతి,సూపర్‌వైజర్లు, మోకాళ్ల రమణ,రాధా, గీతాబాయి,అంగన్‌వాడీలు, ఉపాధ్యాయులు పాల్గన్నారు.

# జనవరి 11న ఒడ్డె ఓబన్న జయంతి...

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

జనవరి 11న ఉదయం 9 గంటలకు కలెక్టరేట్ నందు ఒడ్డె ఓబన్న జయంతి వేడుకలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఒడ్డె ఓబన్న జయంతి వేడుకలలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమా న్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సమ్మక్క,సారలమ్మ గద్దెలను దర్శించుకున్న సర్పంచ్ కొరసా రమేష్ దంపతులు





జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – అనంతారం సర్పంచ్ కొరసా రమేష్ కుటుంబ సమేతంగా గురువారం మేడారం వన దేవతలు శ్రీ సమ్మక్క సారలమ్మ లను దర్శించుకున్నారు.సమ్మక్క సారలమ్మ దేవతలను దర్శ ంచుకుని బంగారం (బెల్ల ం) సమర్పించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వ హించిన అనంతరం రమేష్ దంపతులు, కుటుంబ సభ్యులు మొక్కులు చెల్లించుకున్నారు. ప్రజలు పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో, సుఖస ంతోషాలతో ఉండాలని వన దేవతలను కోరుకున్నట్లు అనంతారం సర్పంచ్ కొరసా రమేష్ తెలిపారు.

## బేతాలపాడు రైతు కూలీలకు తప్పిన ప్రమాదం

–ట్రాక్టర్ పక్కకు ఒరగడంతో పడిపోయిన కూలీలు

–6 గురు వ్యవసాయ కూలీలకు గాయాలు





జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – మండలంలోని బేతాలపాడు గ్రామంలో గురువారం రైతు కూలీలు ట్రాక్టర్ ట్రక్కు ఒక పక్కకు ఒరగడంతో పడిపోయి గాయలపాలయ్యారు. బేతాలపాడు గ్రామ సమీప వ్యవసాయ పొలాల్లో పత్తి తీసేందుకు చీపురుగూడెం నుంచి కూలీలతో వెళుతున్న ట్రాక్టర్ మార్గం మధ్యలో ఒక్కసారిగా ఒరిగి ప్రమాదానికి గురైంది. ట్రాక్టర్ ట్రక్కులో పత్తి పనులకు వెళుతున్న చీపురుగూడెం గ్రామానికి చెందిన మూతి రజిత, వజ్జ విజయలక్ష్మి, బొర్రా చుక్కమ్మ, వజ్జ రమాదేవి, కిసారి ఉదయశ్రీ, సోడెం సుస్మిత అనె మహిళలు ట్రక్కులో నుంచి పడిపోవడంతో గాయలైయ్యాయి. ఘటన జరిగిన ప్రదేశానికి స్థానికులు చేరుకుని అంబులెన్స్,పోలీసుల కు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న జూలూరుపాడు ఎస్సై బాదావత్ రవి, పోలీస్ సిబ్బంది స్థానికుల సహాయంతో గాయలైన వారిని వైద్యం కొరకు 108 అంబులెన్స్ ద్వారా కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిని బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుగులోత్ మహేష్ పరామర్శించారు.

## సిపిఐ శతాబ్ది ఉత్సవాల విజయవంతానికే బైక్ ర్యాలీ



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్

ఖమ్మం నగరంలో ఈనెల 18న నిర్వహించనున్న సిపిఐ శతాబ్ది ఉత్సవాల విజయ వంతానికై ఖమ్మం రూరల్ మండలంలో గురువారం బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ జెండా ఊపి ప్రారంభించారు. అక్కడి నుంచి ప్రారంభమైన ర్యాలీ పల్లెగూడెం వైపు నుంచి తీర్థాల మీదుగా పడమటి తండా కామంచికల్లు దారేదిలో తిరిగింది. అక్కడినుంచి మంగళ గూడెం మీదుగా తనగంపాడు గూడూరు పాడు ఎంవి పాలెం లోనుంచి ఆరె కోడు ఆరె కోడు తండా చింతపల్లిలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు సిద్దినేని కర్ణ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యుడు అజ్మీరా రామ్మూర్తి నాయక్, గిరిజన సంఘం జిల్లా నాయకుడు జగన్, పాలేరు నియోజకవర్గ సిపిఐ నాయకుడు లింగా వెంకటనారాయణ, గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సంబరాలుకు ఆహ్వానం....

–హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మారగాని శ్రీనివాసరావు..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండల దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సంక్రాంతి సంబరాలు ఏర్పాటు చేసినట్లు హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయ పునర్నిర్మాణ వ్యవస్థాపకులు మారగాని శ్రీనివాసరావు తెలిపారు. మండల కేంద్రంలోని శ్రీ శ్రీ అంకమ్మ తల్లి దేవాలయ ప్రాంగణంలో హరిహర ఫౌండేషన్– ఎంఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించే సంక్రాంతి సంబరాలకు మండల ప్రజలను ఆహ్వానం పలుకుతున్నట్లు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేసారు. అన్నపురెడ్డిపల్లి మండలం ఏర్పడి పది సంవత్సరాల పూర్తి అవుతున్న సందర్భంగా దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈనెల 11 నుండి 16వ తేదీ వరకు సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నామన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ 11వ తేదీ నుండి 13వ తేదీ వరకు, 13వ తేదీ ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు మండల స్థాయి వ్యాసరచన పోటీలు, 14వ తేదీ ఉదయం 9 గంటలకు ముగ్గుల పోటీలు, మధ్యాహ్నం 12 గంటలకు పాటల పోటీలు, 15వ తేదీ ఉదయం 9 గంటల నుండి సంక్రాంతి సంబరాలు, హరిదాసు కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు, గొర్రె పొట్లేలు , కోడిపుంజుల ప్రదర్శన , 16వ తేదీ ఉదయం 10 గంటల నుండి మండల దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అతిధుల ప్రసంగం, పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం, మధ్యాహ్నం 12 గంటలకు సామూహిక భోజనాలు అనంతరం తెలంగాణ ధూమ్ ధామ్ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వాలీబాల్ టోర్నమెంట్ లో మొదటి బహుమతి రూ 25 వేలు , రెండో బహుమతి రూ 20 వేలు , మూడవ బహుమతి రూ 15 వేలు , నాలుగో బహుమతి రూ 10 వేలు , ఐదవ బహుమతి రూ 5వేలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తిగల టీం సభ్యులు 7287990457, 8074875620, 7732083048, 7661884807 సంప్రదించి పేరు నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని క్రీడాకారులు, సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# సంక్రాంతి వేడుకల్లో విద్యార్థుల ఉత్సాహం

–.ప్రియదర్శిని సాంకేతిక కళాశాలలో పండుగ వాతావరణం











ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్

ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలలో జనవరి 8వ తేదీన సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలలో భాగంగా విద్యార్థినుల కోసం పలు సాంస్కృతిక పోటీలు నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.సంక్రాంతి వేడుకల సందర్భంగా గ్రూప్ డాన్స్, సాంప్రదాయ ఫ్యాషన్ షో, రంగోలి పోటీలు నిర్వహించబడాయి. రంగోలి పోటీలలో విజేతలకు నగదు బహుమతులు ప్రకటించడంతో విద్యార్థుల్లో మరింత ఉత్సాహం నెలకొంది. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ సంక్రాంతి వంటి సంప్రదాయ పండుగలను విద్యార్థులు కలిసి జరుపుకోవడం ద్వారా మన సంస్కృతి, విలువలు మరింత బలపడతాయని, ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులలో సృజనాత్మకతను, ఐక్యతను పెంపొందిస్తాయని, కళాశాల నిర్వహించిన సంక్రాంతి వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం ఎంతో ఆనందకరం. భవిష్యత్తులో కూడా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన తెలిపారు.ప్రిన్సిపాల్ డాక్టర్ బత్తుల గోపాల్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం విద్యలోనే కాకుండా, సాంస్కృతిక, సామాజిక రంగాలలో కూడా ప్రతిభ చూపినప్పుడే సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని, కళాశాల నిర్వహించిన సంక్రాంతి వేడుకలు విద్యార్థులకు తమ ప్రతిభను ప్రదర్శించుకునే ఉత్తమ వేదికగా నిలిచాయని,విద్యా కార్యక్రమాలతో పాటు ఇలాంటి సాంస్కృతిక వేడుకలను నిర్వహించడం ద్వారా విద్యార్థులలో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, జట్టు భావన పెంపొందుతాయని, అకాడమిక్ పరంగా కూడా సంస్థ విద్యార్థులకు నాణ్యమైన విద్య, పరిశోధనాత్మక ఆలోచన, ప్రాక్టికల్ నైపుణ్యాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తోందని ఆయన తెలిపారు.అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు సమన్వయంగా కొనసాగినప్పుడే విద్యార్థుల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, సంక్రాంతి వేడుకల సందర్భంగా నిర్వహించిన పోటీలు విద్యార్థుల ప్రతిభను వెలికి తీసి, వారి సృజనాత్మ కతను ప్రోత్సహించాయని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను, సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ కాటేపల్లి అప్పారావు, ప్రియదర్శిని పీజీ కళాశాల ప్రిన్సిపాల్ సాధినేని రంగారావు, కళాశాలకు చెందిన కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ఇంజమ్ నరసింహారావు, సి ఎస్ ఎం ఆ ఏ ఐ డి విభాగాధిపతి మద్దినేని వెంకటేశ్వరరావు, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగాధిపతి దాసరి రమేష్, హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగాధిపతి నున్నా అనిత, ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ పోతుల విజయలక్ష్మి, ఐక్యూఏసి ఇంచార్జ్ నేలవల్లి జయమ్మ, బిసిఏ ఇంచార్జ్ గంగవరపు హరికృష్ణ, ఫిజికల్ డైరెక్టర్ గారే విల్సన్, కల్చరల్ ఇంచార్జ్ ఆర్ ఎన్ వి ప్రసాద్, అధ్యాపకులు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

సూర్య
శుక్రవారం 09 జనవరి 2026

# యాగంటి శ్రీను భౌతికకాయానికి నివాళ్లు అర్పిస్తూ బావోద్వేగానికి లోనైనా మాజీ ఎంపీ నామ

**సత్తుపల్లి. సూర్య దినపత్రిక. జనవరి 8. కాంసెన్సీ రిపోర్టర్.** సత్తుపల్లి రూరల్ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు యాగంటి శ్రీనివాసరావు మృతి పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. గురువారం నాడు యాగంటి శ్రీను మరణ వార్త తెలిసిన వెంటనే నామ తన అన్ని కార్యక్రమాలు రద్దు చేసుకొని హుటాహుటిన సత్తుపల్లి బయలుదేరి రామానగరంలోని వారి స్వగృహానికి సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తో కలిసి వెళ్లారు. అక్కడ యాగంటి శ్రీను పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిస్తూ మాజీ ఎంపీ నామ బావోద్వేగానికి లోనయ్యారు. శ్రీను మంచి ప్రజా నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారని అలాంటి నాయకుడి మృతి బీఆర్ఎస్ పార్టీకి, వారి కుటుంబానికి తీరని లోటన్నారు. ఆయన పార్టీకి అలానే బీసీ నేతగా ఆయన చేసిన సామాజిక సేవ కార్యక్రమాలను కొనియాడటంతో పాటుగా ఆయనతో ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా నామ గుర్తు చేసుకున్నారు. వారి ఆత్మకి శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.కార్యక్రమం లో మాజీ జిల్లా గ్రంధాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వర రావు, మాజీ సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ లు శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, వనమా వాసు, మాజీ జడ్పీటీసీ కూసంపూడి రామారావు, పట్టణ పార్టీ ప్రెసిడెంట్ షేక్ రఫీ, మాజీ కౌన్సిలర్ చంద్ పాషా, యూత్ నాయకులు వల్లభనేని పవన్, పర్వతనేని వేణు, సుంకర వాసు, మధిర మాజీ సొసైటీ



చైర్మన్ బిక్కీ కృష్ణప్రసాద్, మధిర మండలం మహాదేవపురం గ్రామ సర్పంచ్ వాసిరెడ్డి నాగేశ్వరరావు, జిల్లా నాయకులు మొండితోక జయకర్, యాస రాంబాబు, ఎమ్ నాగేశ్వరరావు, కామా శాంసన్, యం. వెంకటేశ్వరరావు, సాలి విజయ్, పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణప్రసాద్, హరీష్ తదితరులు ఉన్నారు.

---

# విద్యుత్ వినియోగదారులకు సేవలందించడమే విద్యుత్ శాఖ లక్ష్యం

### -సిజిఆర్ఎఫ్ చైర్మన్ వేణుగోపాల చారి

**సత్తుపల్లి. సూర్య దినపత్రిక. జనవరి 8. కాంసెన్సీ రిపోర్టర్.** విద్యుత్ వినియోగదారులకు సమస్యలు లేకుండా సేవలందించడమే విద్యుత్ శాఖ లక్ష్యమని సిజిఆర్ఎఫ్1 చైర్మన్ వేణుగోపాల చారి అన్నారు. గురువారం మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల 11/33 కె.వి సబ్ స్టేషన్ విద్యుత్ శాఖ ఏడిఈ ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో డి.ఈ.ఈ రాములు పర్యవేక్షణలో సబ్ స్టేషన్ ప్రాంగణంలో నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల సదస్సు లో సిజిఆర్ఎఫ్ చైర్మన్ వేణుగోపాల చారి హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి ,వేంసూరు మండలాల పరిధిలో నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల సదస్సు దృష్టికి పలు సమస్యలు వచ్చాయన్నారు. కేబుల్ డ్యామేజులు, కరెంటు పోల్స్ నుంచి గృహ సముదాయాలకు విద్యుత్ సరఫరా వైర్ మార్పులు, సర్వీస్ వైర్ షిఫ్టింగులు, కరెంటు పోల్స్ నుంచి ఇంటి విద్యుత్ కనెక్షన్ మధ్య దూరం ఉండటం వలన వేలాడుతున్న వైర్ల గురించి, అప్ అండ్ డౌన్ వోల్టేజ్ లు తదితర ప్రాబ్లమ్స్ పై విద్యుత్ వినియోగదారుల నుంచి ఫిర్యాదులు వచ్చాయన్నారు. విద్యుత్



వినియోగదారుల నుంచి వచ్చిన ఫిర్యాదులు అన్ని పరిష్కరిస్తా మన్నారు. లాంగ్ లెన్త్ వైర్ల సంరక్షణకు ప్రభుత్వానికి డబ్బులు కట్టాలని, తద్వారా పరిష్కారం అవుతాయని అన్నారు. వినియోగదారుల నుంచి20 ఫిర్యాదులు వచ్చాయని, డిపార్ట్మెంట్ పరిధిలో ఉన్న వాటిని పరిష్కరిస్తామని వినియోగదారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ.ఈ లు శరత్, హనుమంతరావు, అనిల్ ,అంకారావు, విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు.

# పిల్లల భవిష్యత్తుకు పునాదులు అంగన్వాడి కేంద్రాలు

### - అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన సర్పంచ్ గాయం రమేష్



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...** పిల్లల భవిష్యత్తుకు అంగన్వాడి కేంద్రాలే పునాదులని మండల పాడు సర్పంచ్ గాయం రమేష్ అన్నారు. నూతన సర్పంచ్ గాయం రమేష్ పాలన దక్షతకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా మండలపాడు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని గురువారం సందర్శించారు. చిన్నారుల ఆరోగ్యం, పోషణ, సౌకర్యాల గురించి తెలుసుకున్నారు.అంగన్వాడీ టీచర్ ఆయాతో మాట్లాడి సౌకర్యాలు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రంలోని మౌలిక వసతులు చిన్నారుల భవిష్యత్తు కోసం అవసరమైన సహాయాన్ని అందిస్తామని భరోసా ఇచ్చారు. లంకపల్లి సెక్టార్ సూపర్ వైజర్ అనురాధతో కలిసి పిల్లలకు ప్రభుత్వం అందించిన యూనిఫార్మ్ అందజేశారు. గర్భిణీ స్త్రీలకు పోషక ఆహారం అందించే కోడిగుడ్లు ,పిండి అందజేశారు. గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన సందర్భంగా గాయం రమేష్ కి అంగన్వాడీ టీచర్ స్వరూపా రాణి శుభాభినందనలు తెలియజేశారు.అనంతరం నూతనంగా నిర్మిస్తున్న అంగన్వాడీ భవనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిషోర్ పోతురాజు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదినారాయణ, ఇదుపులపాటి రాంబాబు, స్కైలాబ్ ఫీల్డ్ అసిస్టెంట్ యడవల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మ చెక్కుల పంపిణీ చేసిన మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్:-** మండల కేంద్రం లోని రైతు వేదిక నందు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మ చెక్కులను తహశీసిల్దార్ మన్నె.ఉషా శారద సమక్షంలో నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు ముఖ్యఅతిథిగా పాల్గొని సర్పంచులతో కలిసి పలువురి లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మ,షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బండారు నరసింహారావు మాట్లా డుతూతెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చొరవతో కళ్యణ లక్ష్మ,షాది ముబారక్ చెక్కులు మంజూరైనట్లు తెలిపారు. అనంతరం115 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష చెక్కులు, షాది ముబారక్ విలువ 3,99,46,284 చెక్కులను అందజేశారు. .ప్రభుత్వం పేదలకు ఎప్పుడు అండగా ఉంటుందని ఆయన అన్నారు.వివాహ సందర్భంగా పేద కుటుంబాలు పలు ఇబ్బందులు పడ్డాయని ప్రభుత్వం అందించిన చెక్కులను సద్వినియోగం చేసుకొని కుటుంబాలు సంతోషంగా గడపాలి అన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఉషా శారద, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,అన్ని గ్రామాల సర్పంచ్ లు, మార్కెట్ ఆత్మ కమిటీ డైరెక్టర్లు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘ నాయకులు క్లస్టర్ ఇంచార్జిలు,యూత్ కాంగ్రెస్ నాయకులు,అన్ని గ్రామాల జిపిఓలు తదితరు నాయకులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి జేవిఆర్ సిఎస్పి ని పర్మనెంట్ కార్మికులతో నడిపించాలి-CITU



**సత్తుపల్లి. సూర్య దినపత్రిక. జనవరి 8. కాంసెన్సీ రిపోర్టర్** సత్తుపల్లి జేవియర్ సిఎస్పి నీ ఆపరేషన్ మరియు మెయింటినెన్స్ కొరకు కాంట్రాక్టుకు సంవత్సరం పాటు ఇనార్గో కంపెనీకి ఇవ్వడం జరిగింది. కంపెనీ తీసుకున్న ఈ నిర్ణయం వలన స్థానికంగా పనిచేస్తున్న కార్మికులు ఎక్కడికి వెళ్లాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జేబీసీసీ సభ్యులు మందా నరసింహారావు మండిపడుతున్నారు. సింగరేణి కంపెనీ తీసుకున్న ఇట్టి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని పర్మినెంట్ కార్మికులతో నడిపించాలని సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ గారికి మెమోరండం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సిఐటియు నాయకులు్.వెంకటేశ్వర్ రావు, ఏరియా ప్రెసిడెంట్ సంపత్, సెక్రటరీ ముత్యాల కార్తీక్,గిడ్డయ్య అలాగే ప్రకాష్ మంగరాజు కార్యక్రమంలో పాల్గొన్నారు.
సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్

# భారతరత్న అటల్ బీహార్ వాజ్పేయి శతజయంతి ఉత్సవాల సందర్భంగా



**సత్తుపల్లి. సూర్య దినపత్రిక. జనవరి 8. కాంసెన్సీ రిపోర్టర్.** సత్తుపల్లిలో నిర్వహిస్తున్న వాలీబాల్ పోటీల్లో ఈరోజు ప్రత్యేక ఘట్టం జరిగింది.1975 నుంచి వాలీబాల్ను జీవనశైలిగా తీసుకుని ఆడిన సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి గౌరవనీయులు కమలాకర్ పోటీలను వీక్షించేందుకు రావడంతో, అటల్ బిహారీ వాజ్పేయి టీం సభ్యులు మరియు క్రీడాకారులు కలిసి ఘనంగా సన్మానించారు.అలాగే బేతుపల్లి గంగారంలో వాలీబాల్కు ప్రతీకలుగా పేరుగాంచిన కనకారావు కూడా టోర్నమెంట్కు విచ్చేయగా వారిని ఘనంగా గౌరవించటం జరిగింది.తరం నుంచి తరానికి క్రీడాస్ఫూర్తిని నింపిన గొప్ప క్షణ

సూర్య
www.suryaa.com


# ఉత్సాహంగా... మాంటిస్సోరి తరంగ్ వేడుకలు





## అలరించిన విద్యార్థుల నృత్యాలు

**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్) -** స్థానిక మాంటిస్సోరీ శ్రీ సత్య భాస్కర పాఠశాల వార్షికోత్సవ వేడుకలు అత్యంత ఉత్సాహభరితంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిబిఐ మాజీ డైరెక్టర్ వి.వి లక్ష్మ నారాయణ, గౌరవ అతిథులుగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డియస్పి వంగ రవీందర్ రెడ్డి , పాఠశాల ఫౌండర్ మరియు చైర్మన్ జోస్ నేడుంతుండం, ఎం ఈ ఓ జి. స్వర్ణ జ్యోతి పాల్గొన్నారు.ముఖ్య అతిధులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో కూడా రాణించాలని పిలుపునిచ్చారు. గత విద్యా సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, క్రీడల్లో విజేతలుగా నిలిచిన వారికి అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐసక్ థమస్ స్వాగత ఉపన్యాసాన్ని చేశారు. అనంతరం పాఠశాల ఉప ప్రధానోపాధ్యాయురాలు మెరినా మోసేస్ వార్షిక నివేదికను చదివి



వినిపిస్తూ, విద్యా సంస్థ సాధించిన విజయాలను వివరించారు. విద్యార్థులు ప్రదర్శించిన శాస్త్రీయ నృత్యాలు, దేశభక్తి గీతాలు, మరియు సామాజిక అంశాలపై చేసిన ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.చివరిగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం అతిథులను ఘనంగా సన్మానించారు.

# సిఎం కప్ టార్చ్ ర్యాలీ

## భారీ సంఖ్యలో పాల్గొన్న విద్యార్థులు




**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** సిఎం కప్ టార్చ్ ర్యాలీ అశ్వారావుపేట పట్టణంలో గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక వివేకానంద కూడలి వద్ద నుంచి ప్రారంభమైన ఈ టార్చ్ ర్యాలీ పట్టణంలోని ప్రధాన రహదారుల గుండా ఉత్సాహంగా సాగింది. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని ఉత్సాహభరితంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఈ సందర్భంగా కాగడాను వెలిగించి ర్యాలీకి శ్రీకారం చుట్టారు. అనంతరం మాట్లాడుతూ యువత క్రీడా రంగంలో ముందుకు రావాలని, సిఎం కప్ పోటీల ద్వారా కొత్త ప్రతిభావంతులు వెలుగులోకి రావాలని ఆకాంక్షంచారు. ఈ సందర్భంగా పట్టణం మొత్తం ఉత్సాహవంతమైన వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, జూపల్లి ప్రమోద్,తుమ్మ రాంబాబు,నంద్రు రమేష్ ఉపాధ్యాయులు, విద్యార్థులు సహా అనేక మంది పాల్గొన్నారు.

# క్యాంపస్ ప్లేస్మెంట్స్‌లో 60 మంది విద్యార్థులు ఎంపిక






**సుజాతనగర్,సూర్య(మేజర్‌న్యూస్)–** మండలంలోని వేపలగడ్డ నందు గల అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కళాశాల నందు గ్రాండ్ గురు కంపెనీ వారు నిర్వహించినటువంటి జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది.కళాశాల చైర్మన్ దోసపాటి వెంకటేశ్వరరావు,సెక్రటరీ అండ్ కరెస్పాండ్ చావా లక్ష్మనారాయణ ,హెచ్ఆర్ లు అర్పితా, బ్యూల రత్నకుమారి లతో కలిసి జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతా నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని దానిలో భాగంగానే జాబ్ మేళా నిర్వహించినట్లు వారు తెలిపారు. జాబ్ మేళా నిర్వహించడం ద్వారా గ్రామీణ ప్రాంత యువత కు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఎంపికైన వారికి మూడు నెలలు ప్రొబిషన్ పిరియడ్ ఉంటుందని అనంతరం ఆరు లక్షల ప్యాకేజ్ ఉంటుందని తెలిపారు. జాబ్ మేళాలో 250మంది విద్యార్థులు పాల్గొనగా గ్రూప్ డిస్కషన్ , ఇంటర్వ్యూ, టెక్నికల్ స్కిల్స్ ఆధారంగా 60 మందిని విద్యార్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు.తమ కళాశాల నందు రానున్న రోజుల్లో క్యాంపస్ ప్లేస్మెంట్స్ ద్వారా మరింత మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ దయాకర్, రమేష్, శ్రీకాంత్, సైదయ్య, బాబురావు, లక్పతి, ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ శ్రీనివాస్ ,హెచ్ ఓడి లు మునీర్, వెంకటేశ్వర్లు, కృష్ణమోహన్, రవికిరణ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి




**భద్రాచలం ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్) –** నేషనల్ యూత్ డే సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మండల్ లీగల్ సర్వీసెస్ అథరిటీ వారి ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో భద్రాచలం ప్రధమ శ్రేణి న్యాయమూర్తి, మండల లీగల్ సర్వీసెస్ ఆధారిటీ చైర్మన్ వి. శివ నాయక్ మాట్లాడుతూ యువత చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలని డ్రగ్స్ భూతాన్ని తరిమి కొట్టాలని, స్వామి వివేకానంద, సుభాష్ చంద్ర బోస్ వంటి మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని, లక్ష్యం నిర్దేశించుకొని చక్కగా చదువుకొని జీవితం లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. వివిధ చట్టాల కోసం విద్యార్థులకి అవగాహన కల్పిస్తూ, విద్యార్థి దశనుండే చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, ప్రతీ ఒక్కరు చట్టాలు తెలుసుకొని భాద్యత కలిగిన పౌరులు గా ఉండాలని తెలిపారు. అడిషనల్ జ్యూడిషియల్ ప్రధమశ్రేణి న్యాయమూర్తి దుర్గా భవాని మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణ కలిగిన జీవితాన్ని కలిగి చదువులో ముందంజ వేయాలని నేటి యువత చేతిలోనే దేశ భవిష్యత్ ఉందని, ఉచిత న్యాయ సహాయం అందించడమే లీగల్ సర్వీసెస్ ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం బార్ అసోసియన్ అధ్యక్షులు కోట దేవదానం, న్యాయవాదులు పడిసిరి శ్రీనివాస్, పేరాల నాగరాజు, పేరాల వెంకటేశ్వర్లు, పామరాజు తిరుమలరావు, టి. సంధ్యారాణి, సతీష్, భాషం శారద, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్, లెక్చరర్లు రాగ సుమ, అధ్యాపక బృందం,డ్రగ్ డీ అడిక్షన్ సెంటర్ నుండి శ్రీకాంత్, మండల్ లీగల్ సర్వీసెస్ సిబ్బంది , పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బసవతారక కాలనీలో జూనియర్ కళాశాల విద్యార్థుల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం




**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) –** పాల్వంచలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగానికి చెందిన 50 మంది వాలంటీర్లతో గురువారం శీతాకాల ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసారు. దీనిలో భాగంగా ఏడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో రెండవ రోజు బసవతారక కాలనీలో వివిధ సేవా కార్యక్రమాలను ప్రిన్సిపాల్ పి శంకర్ అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కట్టా రవీంద్ర బాబు నిర్వహించడం జరిగింది.అదేవిధంగా ఎన్ఎస్ఎస్ క్యాంప్ కార్యక్రమంలో భాగంగా ఏజీఎంఓ నాగేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు పండ్లు మాస్కులు పంపిణీ చేశారు. స్వచ్ఛత ఆరోగ్యం, సామాజిక బాధ్యత పై యువత అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యంగా ఆరోగ్య పరిరక్షణలో మాస్కుల వినియోగం ఎంతో అవసరమని తెలిపారు. అనంతరం విద్యార్థులకు రిటైర్డ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నరసింహా కుమార్, అద్భుతంగాకెరియర్ గైడెన్స్ సూచనలను ఐదు పంచ సువర్ణ సూత్రాలను జీవితంలో ఆపాదించుకుని జీవితంలో పరిపూర్ణ స్థాయిని పొందడం వివరించడం జరిగింది. విద్యార్థులు ఉత్సాహభరితంగా విన్నారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది నరసింహ కుమార్ ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అధ్యాపకులు, సర్పంచ్, పంచాయతీ సెక్రటరీ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# మధ్యాహ్న భోజనం పై అధికారుల విచారణ



**టేకులపల్లి, సూర్య(మేజర్ న్యూస్)–** మండలంలోని బొమ్మనపల్లి జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజనం, స్కావెంజర్ ల సమస్యలపై గురువారం మండల విద్యాశాఖ అధికారి. జగన్ విచారణ చేపట్టినట్లు తెలిపారు. మధ్యాహ్న భోజనం నిర్వహణ, స్కావెంజర్ సమస్యలను ,పాఠశాల ఉపాధ్యాయురాలు, వంట నిర్వహకురాలు, స్కావెంజర్ లను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని, వంటశాల, స్టోర్ రూమ్ తాళాలు హెచ్ఎం వద్దనే ఉంచుకోవాలని తెలిపారు. ప్రతి రోజు నాణ్యమైన భోజనం పెడుతున్నరా, లేదా అనేది పర్యవేక్షంచాలని హెచ్ఎంకు సూచించారు. వంటశాలలో దాచిన బియ్యం 117 కేజీలపై పంచనామా నిర్వహించి, స్థానిక డీలర్ గుగులోత్ హేమచందర్ కు అందజేసినట్లు ఆర్ఐ రత్తయ్య తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కాలంగి హరికృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా భయ్య అభిమన్యు మాట్లాడుతూ,మెనూ ప్రకారం భోజనం అమలు చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందజేయాలని డిమాండ్ చేశారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

**టేకులపల్లి,సూర్య(మేజర్ న్యూస్)–** మండలంలోని ఒడ్డుగూడెం గ్రామ సమీపంలోబైక్ వెళ్తూ అదుపుతప్పి గోతిలో పడి వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన గురువారం జరిగింది. బోడు ఎస్ఐ. శ్రీనివాస్ రెడ్డి కథనం ప్రకారం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలోని బూడిదగడ్డ గ్రామానికి చెందిన, గొగ్గల రాజు (29) టేకులపల్లి మండలం, బర్లగూడెం గ్రామానికి చెందిన రేష్మాతో నాలుగేళ్ల క్రితం వివాహమైంది. మండలంలోని బర్లగూడెం అత్తారింటికి నుండి కొత్తగూడెం తన ఇంటికి వెళ్తుండగా, ఒడ్డుగూడెం సమీపంలో బైక్ పై నుంచి గోతిలో పడి బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు.మృతుడికి భార్యతో పాటు, మూడేళ్ల పాప కలదు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు బోడు పోలీసులుసంఘటన స్థలానికి, చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీ క్రీడాకారులను అభినందించినఐటీడీఏ పీవో.. ఏ ఎస్పి



**భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురంలో తెలంగాణ రాష్ట్ర ఎస్జీఎఫ్ 69 వ క్రికెట్ పోటీలు గురువారం నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ఉమ్మడి పది జిల్లాల టీంలు ఇందులో పాల్గొనడం జరిగింది. విన్నర్స్ గా రంగారెడ్డి, రన్నర్స్ గా ఖమ్మం జిల్లా టీంలు కప్ ను గెలుచుకోవడం జరిగింది. అయితే రాజస్థాన్ లో జరగనున్నటువంటి అండరూ 14 ఎస్ జిఎఫ్ క్రికెట్ నేషనల్ లో ఉమ్మడి ఖమ్మం జిల్లా జట్టులో భద్రాచలం చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీ నుండి ముగ్గురు క్రీడాకారులు జట్టు కు ఎంపిక కావడం జరిగింది.ఈ సందర్భంగా భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్, భద్రాచలం ఎస్పి విక్రాంత్ సింగ్ ముగ్గురు క్రికెట్ క్రీడాకారులను అభినందించారు.అందులో నక్క రిత్విక్, రిషికేష్, పంజా విశ్రుత్ కృష్ణ లు ఎంపిక అయ్యారు. వీరి ఎంపిక పట్ల చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీ కోచ్ కుప్పాల తేజ హర్షం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ తమ క్రికెట్ అకాడమీ నుండి ముగ్గురు ప్లేయర్స్ రాజస్థాన్లో జరగనున్నటువంటి ఎస్ జి ఎఫ్ క్రికెట్ అండర్ 14 నేషనల్ కు సెలెక్ట్ కావడం చాలా ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. గెలుపొందిన జట్లకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆయన చేతుల మీదుగా బహుమానాల అందజేయడం జరిగింది.

## చదువులో ఉండాలి.. క్రీడల్లో రాణించాలి







### యువత ముందు తరాలకు ఆదర్శంగా నిలవాలి

### ఉన్నత లక్ష్యలను సాధించాలి

### క్రికెట్ ప్రారంభ వేడుకల్లో డీఎస్పీ రవీందర్ రెడ్డి

**మణుగూరు ఆర్ సి/పినపాక,సూర్య(మేజర్ న్యూస్) –** యువత చదువులో ముందుంటూనే.. నేటి యువత ముందు తరాలకు ఆదర్శంగా నిలవాలని మణుగూరు డిఎస్పీ వి.రవీందర్ రెడ్డి అన్నారు. గురువారం పినపాక మండలంలోని ఎల్చిరెడ్డిపల్లి గ్రామంలోని క్రికెట్ మైదానంలో గంగిరెడ్డి పెద్ద రంగారెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యం, క్రమశిక్షణను పెంపొందిస్తాయన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి, సమాజానికి బాధ్యతగల పౌరులుగా ఎదగాలన్నారు. భగత్ సింగ్ చూపిన దేశభక్తి, ధైర్యసాహసాలు నేటి యువతకు మార్గదర్శకాలని పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని అన్నారు. గ్రామాలలో పౌరులు భాధ్యతగా ఉండాలని, గ్రామాలలో ఎవరైన అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. గ్రామలలోని యువత పోలీసులతో కలిసి పనిచేస్తే అద్భుతమైన సమాజాన్ని నిర్మించవచ్చన్నారు. ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరాలు జరుగుతున్నాయని సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తతంగా ఉండాలని తెలిపారు. అనుమానిత వ్యక్తుల నుండి వచ్చే మెసేజ్ లకు ఫోన్ కాల్ లకు స్పందించవద్దని తెలిపారు. ప్రజలు తమ వ్యక్తిగత సమాచారం ఇతరులకు తెలియజేయవద్దని సూచించారు. సైబర్ నేరాలు అడ్వాన్స్ దశలోకి చేరాయని ఇప్పుడు తెలిసిన స్నేహితులు, బంధువుల పేరుతో ఫోన్ చేసి ఆపదలో ఉన్నాము అని డబ్బులు అడుగుతున్నారని అలాంటి ఫోన్ వస్తే వారితో మాట్లాడిన తర్వాత నిజమని తెలిస్తేనే స్పందించాలని సూచించారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులను ఆయన అభినందిస్తూ, ఇలాంటి క్రీడా కార్యక్రమాలు యువతను చెడు అలవాట్లకు దూరంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. అనంతరం క్రికెట్ టోర్నమెంట్ను అధికారికంగా ప్రారంభించి యువకులతో కలిసి క్రికెట్ ఆడి క్రీడాకారులతో ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ గొంది గోపాలకృష్ణ, ఎంపిడిఓ సంకీర్త్, సిఐ వెంకటేశ్వరరావు, ఎంపివో వెంకటేశ్వర రావు, స్థానిక సర్పంచ్ కొర్సా విజయలక్ష్మ, క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు గంగిరెడ్డి సతీష్ రెడ్డి, గంగిరెడ్డి సంతోష్ రెడ్డి, గోపాల్ రెడ్డి, సంజీవ్ రెడ్డి, దేవిరెడ్డి వెంకట్రామిరెడ్డి, క్రీడాకారులు, క్రీడాభిమానులు, యువకులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల మహాసభను జయప్రదం చేయండి

### పాల్వంచలో పోస్టర్ ను ఆవిష్కరించిన ఉద్యమకారులు



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో ఉద్యమకారులకు ప్రకటించిన హామీలను నెరవేర్చాలని తెలంగాణా ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో ఈ నెల 10 వ తేది సాయంత్రం నాలుగు గంటలకు సూర్యాపేట జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించ తలపెట్టిన రాష్ట్ర ఉద్యమకారుల మహాసభను జయప్రదం చేయాలని ఉద్యమకారులు పిలుపునిచ్చారు. గురువారం పాల్వంచ అమరవీరూల స్థూపం వద్ద ఉద్యమకారులు పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉద్యమకారులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు క్రింద న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఉద్యమకారులకు సంక్షమ బోర్డును ఏర్పాటు చేయాలని,గుర్తింపు కార్డులు జారీ చేయాలని,నెలకు గౌరవ వేతనం రూ 30 వేలు అందించాలని, కేసీఆర్ పాలనలో అక్రమంగా పెట్టిన కేసులను,ఉపా కేసులతో సహా అన్నీ కేసులను భేషరుతుగా ఎత్తివేయాలని,అమరవీరుల స్మృతివనం వంద ఎకరాల్లో ఎర్పాటు చేసి,సెక్రటిరియేట్ ముందున్న అమరజ్యోతి మ్యూజియంను అధికారికంగా ప్రారంభించి, సందర్శకులకు అనుమరి ఇవ్వాలని, ప్రతి జిల్లా కేంద్రంలో ఉద్యమకారులకు స్మారక భవనం నిర్మించాలని, (అస్సాం రాష్ట్రం కోక్రాబార్ లో అమరవీరుల స్థూపం వలె నిర్మించాలి) ఉద్యమకారులకు, అమరవీరుల కుటుంబాలకు భీమా సౌకర్యం కల్పించాలని,హెల్త్ కార్డులు మంజూరు చేసి, ఈయస్ ఐ సౌకర్యంతో పాటు ఉచిత బస్సు పాసులు అందచేయాలని, ఉద్యమకారుల కుటుంబాలకు ప్రభుత్వ పథకాలలో, విద్య, ఉద్యోగ, రాజకీయ పదవుల్లో మొదటి ప్రాధాన్యత ఇస్తూ, 2 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, ఉద్యమసమయంలో నష్టపోయిన ఉద్యమకారులందరికి ప్రభుత్వం 50శాతం సబ్సిడితో కోటి రూపాయలు రుణాలు అందించి వ్యాపార అభివృద్ధికి సహకరిందాలని, తెలంగాణ అమరవీరుల చరిత్రను,తెలంగాణ విద్యార్ధి ఉద్యమ చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలనే 12 అంశాలతో కూడిన సమస్యలను నెరవేర్చాలని సూర్యాపేట నూతన బస్టాండ్ నుండి సభా ప్రాంగణం వరకు భారీ ర్యాలీ అనంతరం మహా సభ వుంటుందని రాష్ట్రంలోని ఉద్యమకారులందరు హాజరుకావాలని పిలుపునిస్తూ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు మల్లెల రామనాథం, బరగడి దేవదానం, సయ్యద్ రషీద్, శివలెంక అశ్విని కుమార్, శ్రీపాద సత్యనారాయణ,నబీ సాహెబ్, యస్.డీ.టీ హుస్సేన్, శనగ రామచందర్ రావు, కుడికాల ఆంజనేయులు, ఉబ్బన శ్రీను, బుడగం నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

## కిరాణా షాపుల్లో చైనా మాంజా విక్రయించరాదు

### రేగళ్ల రేంజర్ జస్వంత్ ప్రసాద్



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని గాలిపటం నిషేధిత చైనా మాంజా దారం కిరాణా షాపులో అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అటవీశాఖ రేగళ్ల రేంజర్ జస్వంత్ ప్రసాద్ అన్నారు.ఈ మేరకు గురువారం మండల పరిధిలోని మర్కోడులోని పలు కిరాణా షాపులను ఆకస్మికంగా సందర్శించి దుకాణాల్లో ప్రమాదకరమైన చైనా మంజా దారాలను అమ్మొద్దన్నారు.పిల్లలు గాలిపటాలను ఎగురవేయడానికి సాధారణ దారాలు ఉపయోగించాలన్నారు. కిరాణా షాపు వ్యాపారులు ఎక్కడ కూడా చైనా మాంజా దారంతో కలిగిన గాలిపటాలను పిల్లలకు విక్రయించరాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ భాస్కర్, ఫారెస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రీ ప్రైమరి అదనపు గది ప్రారంభం



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని స్టేషన్ తడకలపూడి మండల ప్రజాపరిషత్ పాఠశాలలో ప్రీప్రైమరి అదనపు గదిని స్థానిక సర్పంచ్ తేజావత్ అను రమేష్ , కాంప్లెక్స్ హెచ్ఎం దారావత్ రామ్ చందర్ చందర్ లు గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోత్. హచ్ లాల్, ఉపాధ్యాయులు వి. రవి, బి. సుజాత, పంచాయతి సెక్రటరి. ధరావత్. అజయ్, ఉప సర్పంచ్ లేజావత్, సుమన, వార్డు మెంబర్స్ లకావత్. రమేష్, మూడ్. నరేష్, మూతి, కల్పన ఎఎంపిసి. ఛైర్మన లకావత్. లక్ష్మ ,ప్రీ ప్రైమర్రి, పాఠశాల సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులు పాల్గోన్నారు.

## నాగారం గ్రామంలో ప్రజా బాట కార్యక్రమం విజయవంతం




**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) –** టిజి ఎన్ పిడిసిఎల్ ఆధ్వర్యంలో గురువారం నాగారం గ్రామంలో ప్రజా బాట కార్యక్రమంను విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజల విద్యుత్ సంబంధిత సమస్యలను అధికారులు ప్రత్యక్షంగా విని, అక్కడికక్కడే పరిష్కార సూచనలు చేశారు. ముఖ్యంగా వోల్టేజ్ సమస్యలు, తరచు విద్యుత్ అంతరాయాలు, ట్రాన్స్‌ఫార్మర్ లోపాలు, సర్వీస్ వైర్ సమస్యలు, మీటర్ రీడింగ్ మరియు బిల్లింగ్ అంశాలపై ప్రజలకు స్పష్టమైన వివరణ ఇచ్చారు.ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యుత్ సంబంధిత పథకాలు, వినియోగదారుల రాయితీలు, అలాగే విద్యుత్ భద్రతా చర్యలపై కూడా అవగాహన కల్పించారు. ప్రజలతో నేరుగా ముఖాముఖి చర్చలు జరపడం ద్వారా విద్యుత్ సేవలపై నమ్మకం మరింత పెరిగిందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈ జి. రవీందర్,ఎఫ్ ఎం వి ఆంజనేయులు,ఏఎల్ఎం రవి పాల్గొని ప్రజల సమస్యలను శ్రద్ధగా విని పరిష్కరించడంలో చురుకుగా వ్యవహరించారు.ప్రజా బాట కార్యక్రమం ద్వారా వినియోగదారుల సమస్యలను వేగంగా పరిష్కరించి, భవిష్యత్తులో మరింత మెరుగైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు.

## పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన డిఎల్పిఓ ప్రభాకర్



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** జూలూరుపాడు గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని గురువారం డివిజనల్ పంచాయతీ అధికారి ప్రభాకర్ సందర్శించారు. పంచాయతీ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు సంబందించిన రికార్డులను, గ్రామంలో జరిగిన పారిశుధ్య పనులకు సంబందించిన రికార్డులను పరిశీలించారు. గ్రామంలో జరుగుతున్న పారిశుధ్య పనుల వివరాలను పంచాయతీ కార్యదర్శి ఖాదర్ మియ్య ను అడిగి తెలుసుకున్నారు. సాధారణ పరిశీలనలో భాగంగా రావడం జరిగిందని డిఎల్పిఓ ప్రభాకర్ తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల సింగరేణి తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి

**ట్రాన్స్కో-జెన్కో సంస్థల పెండింగ్ బకాయిలతో ఇబ్బంది**

**పెండింగులో ఉన్న రూ.50 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలి**

**ఈనెల 22,23 తేదీలలో జరిగే కిషన్ రెడ్డి పర్యటన జయప్రదం చేయాలి**

**బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ డిమాండ్**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్‌న్యూస్)– రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల సింగరేణి సంస్థ తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి కొట్టుమిట్టాడుతోందని బిఎంఎస్ అనుబంధం ఏపీకేఎంఎస్ జాతీయ కార్యదర్శి, జేబీసీసీఐ మెంబర్ పి.మాధవ నాయక్ పేర్కొన్నారు. గురువారం స్థానిక బిఎంఎస్ కార్యాలయంలో యూనియన్ కేంద్ర ఉపాధ్యక్షులు బి రామ్ సింగ్ అధ్యక్షతన జరిగిన సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు సింగరేణి సంస్థకు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా ఇబ్బందులు గురి చేస్తున్నారని వ్యాఖ్యానించారు. కేవలం బొగ్గు బకాయిలు రూ.20 వేల కోట్లకు పైగా పేరుకుపోయాయని,విద్యుత్ బకాయిలు 30 వేల కోట్లు మొత్తం బకాయిలు ప్రస్తుతం రూ.50 వేల కోట్లకు చేరుకోవడం అత్యంత ఆందోళనకరమని పేర్కొన్నారు. సింగరేణిలో నిత్యావసర ఆర్థిక లావాదేవీల నిర్వహణకే తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఆర్థిక సంక్షోభం కారణంగా కొత్త డంపర్లు, డోజర్లు, హాలర్లు తదితర ఆధునిక యంత్రాలను కొనుగోలు చేయలేని దుస్థితి ఏర్పడిందని తెలిపారు. ఫలితంగా అనేక కీలక పనులను ప్రైవేటీకరణకు అప్పగించాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.సింగరేణిలో ఉత్పత్తి అవుతున్న బొగ్గులో 50 శాతం కంటే ఎక్కువ భాగాన్ని రాష్ట్ర ప్రభుత్వ జెన్కో సంస్థకు సరఫరా చేస్తున్నప్పటికీ, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొనుగోలు చేసిన బొగ్గుకు సంబంధించిన చెల్లింపులు చేయకపోవడం వల్లే ఈ ఘోర ఆర్థిక సంక్షోభం తలెత్తిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో బొగ్గు, విద్యుత్ బకాయిలు కలిపి రూ.26 వేల కోట్ల బకాయిలు ఉంటే, ప్రస్తుత ప్రభుత్వం కేవలం రెండు సంవత్సరాల్లోనే అదనంగా రూ.24 వేల కోట్ల బకాయిలు పెంచి మొత్తం రూ.50 వేల కోట్లకు చేరేలా చేసి, సింగరేణి సంస్థను తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టిందని విమర్శించారు.ఈ పరిస్థితిని కార్మికులు, అధికారులు అందరూ సమగ్రంగా గ్రహించి, రాష్ట్ర ప్రభుత్వంపై ఐక్య పోరాటం చేయకపోతే సింగరేణి సంస్థను రక్షించడం అత్యంత కష్టసాధ్యమవుతుందని హెచ్చరించారు. ఇప్పటివరకు సింగరేణిలో పనిచేసి రిటైరైన అధికారులకు పీఆర్పీ కూడా ఇవ్వకపోవడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఆర్థిక సంక్షోభం కారణంగా కార్మికులకు మెరుగైన వైద్య సౌకర్యాలు, సంక్షేమ కార్యక్రమాలు అమలు కాకపోవడమే కాకుండా సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని కూడా నిర్వహించలేని పరిస్థితి నెలకొందని తెలిపారు. ఇప్పటివరకు క్యాలెండర్లు కూడా పంపిణీ చేయకపోవడం చూస్తుంటే, సింగరేణి సంస్థను వెంటిలేటర్‌పై కొనసాగుతున్న' పరిస్థితిలో ఉన్నట్టుగా కార్మికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు.కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రివర్యులు కిషన్ రెడ్డి పర్యటన జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ నెల 22, 23 తేదీల్లో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి మాననీయులు జి. కిషన్ రెడ్డి సింగరేణి సమీక్ష సమావేశం నిమిత్తం పర్యటించనున్న నేపథ్యంలో, ఆ పర్యటనను సంఘం కార్యకర్తలందరూ విజయవంతం చేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో టి.ఎస్. పవన్ కుమార్, మొగిలి పాక రవి, లీలా కృష్ణ, జి. వెంకటరెడ్డి, లట్టి జగన్మోహన్, టీవీ సూరి, టి. నరేంద్రబాబు, ఎం. శ్రీనివాస్, శైలేష్, మోహన్, ఉదయ్, ధారావత్ నాగేశ్వరరావు, కే. రాజేష్, భూపతి రాజు, వీర కుమార్, నరేష్, బాలకృష్ణ, సంగం చందర్, అలీ ప్రకాష్, ఎం. సుధాకర్, దొడ్డి నిర్మల, ఇనుపనూరి నాగేశ్వరరావు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 10వ తేదీన సింగరేణి ఆసుపత్రిలో ఈఎన్‌టి వైద్య శిబిరం



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్‌న్యూస్) – సింగరేణి సిఎండి డి.కృష్ణ భాస్కర్, డైరెక్టర్(పా) గౌతం పోట్రు సూచనల మేరకు చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీన సింగరేణి సంస్థలో పనిచేస్తున్న రెగ్యులర్, కాంట్రాక్టు, రిటైర్డ్ కార్మికులు, వారి కుటుంబసభ్యులకు కార్పొరేట్ ఏరియాలోని సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆర్ కిరణ్ రాజ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. చెవి, ముక్కు, గొంతు సమస్యలు గల వారి కొరకు మా ఈఎన్‌టి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, హైదరాబాద్ వారిచే ప్రత్యేక మెగా ఈఎన్‌టి, నవజాత శిశువుల వినికిడి పరీక్ష వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.సింగరేణి సంస్థలో పనిచేసే రెగ్యులర్, కాంట్రాక్టు కార్మికులు, రిటైర్డ్ కార్మికులు, వారి కుటుంబసభ్యులకు, మెడికల్ కార్డ్ హోల్డర్స్ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కాగా వైద్య పరీక్షలకు వచ్చే వారు ఉదయం 9 .00 గంటల నుంచి సింగరేణి ప్రధాన ఆసుపత్రికి రావాలని చీఫ్ మెడికల్ ఆఫీసర్ తెలిపారు.

# బయ్యారం.. బయ్యారం.. బయ్యారం

**పేరు వినడమే కానీ..ఇప్పుడు స్వయంగా వచ్చాను**

**మై ఫ్రెండ్ విశ్వం..బయ్యారం మహర్షి**

**తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ అధ్యక్షులు నవీన్ రెడ్డి**





మణుగూరుఆర్ సి/పినపాక,సూర్య (మేజర్ న్యూస్ ) – బయ్యారం.. బయ్యారం.. బయ్యారం.. ఎప్పుడూ వినడమే కానీ..నేను ఇక్కడికి వస్తానని అనుకోలేదు.మై ఫ్రెండ్ విశ్వం వల్ల నేను బయ్యారం వచ్చాను..వచ్చేలా చేసాడు.తన సొంత ఊరిలో జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం మామూలు విషయం కాదు..నా స్నేహితుడు బయ్యారానికే మహర్షి అని ఎవరో అన్న మాటలు కావు అమెరికాలోని తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ అధ్యక్షులు మద్దిపాటి నవీన్ రెడ్డి అన్నారు.అకస్మాత్తుగా తన ఫ్రెండ్ ఊరు ఏడుళ్ల బయ్యారానికి తన మిత్ర బృందంతో వచ్చి తమ ఆనందాన్ని జాతీయస్థాయి క్రీడాకారులతో పంచుకున్నారు. అంతే కాకుండా తమ స్నేహితుడు కంది విశ్వ భరత్ రెడ్డి ఏడూళ్ల బయ్యారంశ పేరును అంతర్జాతీయ వ్యాప్తంగా వినపడేలా చూసి నవీన్ రెడ్డి మిత్ర బృందం మురిసిపోయారు.ఏది ఏమైనా తమ గ్రామాన్ని దేశం నలుదిక్కులా వినపడేలా చేసిన విశ్వ భరత్ రెడ్డికే దక్కింది.

# తెలంగాణ ప్రజల ఉజ్వల భవిష్యత్తుకు సింగరేణిని పరిరక్షించుకోవాలి

**గుర్తింపు సంఘం ఎన్నికలు తక్షణమే నిర్వహించాలి**

**కాంగ్రెస్ హయాంలో ఒక్క మెడికల్ బోర్డు కూడా నిర్వహించలేదు**

**టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షుడు మాజీ రాష్ట్ర మంత్రి కొప్పుల**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్‌న్యూస్)– తెలంగాణ ప్రజల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు.గురువారం జరిగిన ముఖ్య నాయకులు కార్యకర్తలు సమావేశంలో ఆయన మాట్లాడారు.టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 30 వేల మంది యువకులకు ఉద్యోగాలు ఇచ్చామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త ఉద్యోగాల నియామకాలు చేయలేని దుస్థితిలో ఉందని విమర్శించారు. సింగరేణి సంస్థను కాంగ్రెస్ ప్రభుత్వం ఏటీఎంగా వాడుకొని నిధుల దుర్వినియోగానికి పాటుపడుతున్నారని ఆరోపించారు. పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాములో సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన బకాయిలు రూ19 వేల కోట్ల మాత్రమేనని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో రూ 24 వేల కోట్ల బకాయిలు చెల్లించాల్సిన స్థితి వచ్చిందని పేర్కొన్నారు. సింగరేణి రక్షించడానికి కార్మికులకు జీతభత్యాలు చెల్లించడానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ 48 వేల కోట్ల బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణి గుర్తింపు యూనియన్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఏఐటియుసి, ఐఎన్ టియూసి సంఘాలు మెడికల్ బోర్డు ప్రతి నెలలో రెండు పర్యాయాలు నిర్వహిస్తామని చెప్పి గడిచిన 10 నెలల్లో ఒక్క బోర్డు కూడా నిర్వహించలేదని విమర్శించారు. వేలాది మంది కార్మికులు, వారి కుటుంబాలు తీవ్ర ఆందోళన అశాంతితో గందరగోళంలో ఉన్నారని పేర్కొన్నారు.సింగరేణి గుర్తింపు యూనియన్ ఎన్నికల కాల పరిమితి ముగిసినందున తక్షణమే ఎన్నికల నిర్వహించాలని డిమాండ్ చేశారు. యాజమాన్యంతో జరిగే సంప్రదింపులకు అన్ని కార్మిక సంఘాలకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి, చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపుకృష్ణ, ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య, అధికార ప్రతినిధి పర్లపల్లి రవి, కోశాధికారి చెల్పూరి సతీష్, కేంద్ర ఉపాధ్యక్షులు మెడికల్ సంపత్ కుమార్, మంగీలాల్, కూసన వీరభద్రం, ప్రభాకర్ రెడ్డి, సదానందం, 11 డివిజన్ల ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్, ఐలి శ్రీనివాస్, నాగెల్లి సాంబయ్య, మల్రాజు శ్రీనివాసరావు, మేడిపల్లి సంపత్, బండి రమేష్, బడితల సమ్మయ్య, నాగెల్లి వెంకటేశ్వర్లు, గడప రాజయ్య, తుమ్మ శ్రీనివాసరావు, జాఫర్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# దశదినకర్మలకు హాజరైన తుళ్లూరు బ్రహ్మయ్య



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)– మండల పరిధిలో కుమ్మరిగూడెం పాయం అర్జయ్య దశదినకర్మలకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య హాజరై చిత్రపటానికి పూలమాలవేసి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బొబ్బల నాగేష్ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థికి దక్కిన గౌరవ పి.హెచ్.డి డాక్టరేట్



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని కొత్త సూరారం గ్రామానికి చెందిన గుగులోత్ రాంజీ కౌసల్య దంపతుల చిన్న కుమారుడు అయిన గుగులోత్ సుధాకర్ మధ్యప్రదేశ్ రాష్ట్రం, ఇండోర్ లోని ప్రతిష్టత్మకమైన మల్వాంచల్ విశ్వవిద్యాలయం నుండి మెడికల్ బయోకెమిస్ట్రీ లోని అత్యంత క్లిష్ట తరమైన " సర్యులిమ్స్ మైక్రో ఆర్.యన్.ఎ యాజ్ నోవెల్ బయోమార్క్స్ ఆఫ్ మినిరల్ బోన్ డిజర్డర్ అండ్ వాస్కులార్ క్లారిఫికేషన్ ఇన్ పేషంట్ విత్ క్రానిక్ కిడ్ని డిసిజేసు అనే అంశముపై చేసిన పరిశోధనకు గాను గౌరవ పి.హెచ్.డి డాక్టరేట్ ప్రధానం చేయడం జరిగింది. అదేవిధముగా జిపమార్ విశ్వవిద్యాలయం పాండిచ్చేరి నుండి మెడికల్ బయోకెమిస్ట్రీ లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిగ్రీ పొందడం జరిగింది. ప్రస్తుతం గుగులోత్.సుధాకర్ ప్రభుత్వ వైద్య కళాశాల, పాల్వంచ యందు మెడికల్ బయోకెమిస్ట్రీ డిపార్ట్మెంట్‌లో లెక్చరర్ గా పనిచేయుచున్నారు.వారి అన్నయ్య గుగులోత్ రాందాస్ ఆశయాలకు అనుగుణంగా తాను ఈ రోజు ఈ స్థాయికి రావడం జరిగిందని సూర్య పత్రికకు వివరణ ఇవ్వడం జరిగింది.

## యడమ కంటి రోసి రెడ్డి దశదినకర్మలకు హాజరైన ఎమ్మెల్యే వెంకట్రావు, తుళ్లూరు బ్రహ్మయ్య



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)-** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బూర్గంపాడు మండలం సారపాకకు చెందిన ఎడమ కంటి దోస్త్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.గురువారం ఆయన దశదినకర్మలకు భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ డైరెక్టర్ తూళ్ళూరి బ్రహ్మయ్య హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మారం వెంకటేశ్వర రెడ్డి, రెడ్డిపాలెం సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన రాందాస్ నాయక్, కోనేరు చిన్ని





**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)** - వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ ( చిన్ని)లు గురువారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని వారి స్వగ్రామంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాందాస్ నాయక్, కోనేరు చిన్ని నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు.రేవంత్ రెడ్డి కోనేరు చిన్నితో ముచ్చటిస్తూ రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతాని కృషి చేస్తూ రానున్న మున్సిపల్ ,ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుచుకొని సత్తా చాటాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గూగుల్ కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక స్వావలంబనకు సింగరేణి సంపూర్ణ సహకారం

**జనరల్ మేనేజర్ కో-ఆర్డినేషన్ టి.శ్రీనివాస్**

**ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో సింగరేణి సేవా సమితి స్టాల్ ప్రారంభం**






**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్) -** సింగరేణి సంస్థ మహిళల ఆర్థిక స్వావలంనకు, స్వయం ఉపాధికి సంపూర్ణ సహకారం అందిస్తూ ఉందని, సింగరేణి అందిస్తున్న సహకారంతో మహిళలు స్వయం ఉపాధి బాటలో ముందుకు సాగాలని జనరల్ మేనేజర్ కో-ఆర్డినేషన్, సింగరేణి సేవా సమితి ఉపాధ్యక్షులు టి.శ్రీనివాస్ పేర్కొన్నారు. హైదరాబాద్ లో నిర్వహిస్తున్న ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ లో ఆయన సింగరేణి సేవాసమితి స్వయం ఉపాధి ఉత్పత్తుల స్టాల్ ను బుధవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు సింగరేణి భవన్ సేవా అధ్యక్షురాలు శ్రీలత శ్రీనివాస్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సేవా సమితి ద్వారా ఫ్యాషన్ డిజైనింగ్, బ్యాగుల తయారీ వంటి పలు రకాల ఉపాధి శిక్షణలు పొందిన మహిళలు అనేకమంది స్వయంగా ఉత్పత్తులు సాధిస్తున్నారన్నారు. వీటిని విక్రయించడం కోసం, మార్కెటింగ్ మెలకువలు తెలుసుకోవడం కోసం హైదరాబాద్ ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ లో గత 2 దశాబ్దాలుగా సంస్థ సేవాసమితి ఉత్పత్తుల విక్రయ కేంద్రాన్ని నిర్వహిస్తోందని, తద్వారా స్వయం ఉపాధి యూనిట్ల ఎదుగుదలకు సహకరిస్తుందన్నారు. సింగరేణి అందించే సహకారంతో మరింత వ్యాపార అభివృద్ధి సాధించాలని సింగరేణి భవన్ సేవా అధ్యక్షురాలు శ్రీలత శ్రీనివాస్ కోరారు. మందమర్రి, రామగుండం ఏరియాలకు చెందిన మహిళల స్వయం శక్తి యూనిట్ల వారు తయారు చేసిన వస్తువులను ఈ విక్రయ కేంద్రంలో అందుబాటులో ఉంచారు.

## ఈ నెల 11 న శ్రీనివాసగిరిలో మహాసుదర్శన హెూమం





**మార్చి 15న శ్రీనివాసగిరి గుట్టపై శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణం**

**భక్తసమాజ మండలి**

**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) -** మండల పరిధిలోని శ్రీనివాస కాలనీ గుట్టపై గల శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఈ నెల 11 మహాసుదర్శన హెూమం నిర్వహించనున్నట్లు ఆలయ భక్త సమాజం వారు గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 11 హెూమం అనంతరం శ్రీ వెంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల శుభలేఖ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నారు. జనవరి నెల చివరి వారంలో స్వామివారి ప్రచారరథం, బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేస్తామన్నారు. మార్చి 8వ తేదీన మహిళా భక్తులచే పసుపు కొట్టు కర్యక్రమము మరియు కళ్యాణం బ్రహ్మోత్సవాల ట్రీజర్ ఆవిష్కరణ, మార్చి 13వ తేదీన ఉదయం శ్రీనివాస నగర సంకీర్తన కార్యక్రమము, మోటార్ సైకల్ ర్యాలి పాల్వంచ పురవీదులలో నిర్వహించనున్నారు. మార్చి 14వ తేదీ నుండి అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమై 17వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. మార్చి 15వ తేదీ “శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి కళ్యాణం, అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమము జరుపబడును. మార్చి 16వ తేదీ మహా పూర్ణహుతి, మహాదాశీర్వచనం, మార్చి 17వ తేదీ పాల్వంచ పురవీదులలో తిరువీది కార్యక్రమము చేపట్టానున్నారు. ఉత్సవాల 3 రోజులు సాంస్కృతిక కార్యక్రమములు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అద్యక్ష కార్యదర్శులు ఊకే భద్రయ్య, తాటికొండ శ్రీలత, గౌరవ సలహాదారులు వంకదారు నరసింహకుమార్, ట్రస్ట్ ప్రదాన కార్యదర్శి ఆరుట్ల లక్ష్మణాచారి, కోశాదికారి పిట్టల లక్ష్మరెడ్డి, ఆలయ పురోహితులు తోలేటి నాగేశ్ శర్మ, ఆరుట్ల ఫణిరాజు, పి.ఆర్.ఓ. అవుకు జయప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## దళిత హక్కుల సాధనే ప్రధాన లక్ష్యం

**ఈనెల 28న ఏజెన్సీ దళిత ర్యాలీ**

**చదలవాడ సూరి**



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) -** ఏజెన్సీ ప్రాంతంలో షెడ్యూల్ క్యాస్ట్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలనువెంటనే పరిష్కరించాలనే డిమాండ్‌తో ఈనెల 28న కొత్తగూడెం కేంద్రంలో ర్యాలీ నిర్వహించబోతున్నామని దళిత ఏజెన్సీ హక్కుల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు చదలవాడ సూరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.తెలంగాణలో ఉమ్మడి నాలుగు జిల్లాలలో ప్రధానంగా భద్రాద్రి జిల్లాలో ఏజెన్సీ పేరుతో దళితులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, ఉద్యోగ ఉపాధి రాజకీయ రంగాలలో అవకాశం లేకుండా ఉన్నదన్నారు. ఈ ప్రాంతాలలోనే పుట్టి జీవనాన్ని కొనసాగిస్తున్న దళితులకు ఒక న్యాయం మరొకరికి ఇంకో న్యాయమా అని ప్రశ్నించారు. ఏజెన్సీ ప్రాంతాలలో దళితులు చాలా వెనుకబాటులోనే ఉన్నారని వారు అభ్యున్నతి లోకి వచ్చి అన్ని రంగాలలో రాణించాలి అంటే ఏజెన్సీలో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని, మొన్న జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఎస్సీలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. రాబోవు కార్పొరేషన్ ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలలో ఎస్సీలకు ప్రాతినిధ్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ హక్కుల సాధన కోసం భద్రాద్రి జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు, జిల్లాలో ఉన్న ఏజెన్సీ ప్రాంత దళిత ప్రజానికం భారీగా ఈ ర్యాలీకి తరలిరావాలని పిలుపునిచ్చారు.

## సింగరేణి ఆసుపత్రులలో స్పెషలిస్టుల నియామకానికి ఇంటర్వ్యూలు

**పెద్ద సంఖ్యలో హాజరైన అభ్యర్థులు**

**9 స్పెషలిస్ట్ విభాగాలలో 32 మంది వైద్య నిపుణుల నియామకం కోసం ఇంటర్వ్యూలు**





**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్‌న్యూస్)-** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు సింగరేణి వ్యాప్తంగా ఉన్న ఆసుపత్రులలో స్పెషలిస్ట్ డాక్టర్ల నియామకం కోసం యాజమాన్యం గురు, శుక్రవారాల్లో డైరెక్టర్ పర్సనల్ గౌతమ్ పొట్రు సారథ్యంలో ఇంటర్వ్యూలను నిర్వహిస్తోంది. గురువారం నిర్వహించిన ఇంటర్వ్యూలకు పెద్ద ఎత్తున అభ్యర్థులు హాజరయ్యారు.కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు ఉత్తమ వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో సింగరేణి యాజమాన్యం అన్ని ఆసుపత్రుల్లో ఉన్న ఖాళీలను గుర్తించి వీటి భర్తీ కోసం ఈ ఇంటర్వ్యూలను నిర్వహిస్తోంది.గురువారం జనరల్ సర్జన్ 4 పోస్టులు, గైనకాలజిస్ట్ 7 పోస్టులు, పిడియాట్రీషియన్ 4, చెస్ట్ ఫిజీషియన్ 3 పోస్టులు,ఈ ఎన్ టి సర్జన్ 2 పోస్టులకు ఇంటర్వ్యూలు జరిపారు. ఈ పోస్టులకు 74 మంది అభ్యర్థులు హాజరయ్యారు.శుక్రవారం మరో నాలుగు విభాగాలలో అనస్థీటిస్ట్-7, పాథలజిస్ట్-1, హెల్త్ ఆఫీసర్-3, సైకియాట్రిస్ట్-1 పోస్టులకు ఇంటర్వ్యూలు జరపనున్నారు. సీనియర్ ప్రభుత్వ వైద్య నిపుణుల బృందం ఈ ఇంటర్వ్యూలను నిర్వహిస్తోంది. జి.ఎం పర్సనల్ ఈఈ, రిక్రూట్మెంట్ సెల్ మురళీధర్ రావు, సీఎంవో కిరణ్ రాజ్ కుమార్, డాక్టర్ సునీల తదితరులు పాల్గొన్నారు.

## కొత్త వ్యక్తులు వస్తే సమాచారం ఇవ్వండి - సిఐ నాగబాబు

**మణుగూరుఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)-** గ్రామంలోకి ఎవరైనా కొత్తవాళ్ళు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని మణుగూరు సి ఐ పాటి నాగబాబు స్పష్టం చేశారు. గురువారం తెల్లవారుజామున ఎస్సై నగేష్ తో పాటు పోలీసు సిబ్బందితో కలిసి వలస గిరిజన గ్రామమని బుడుగుల వెళ్ళారు.అక్కడి గ్రామస్తులతో మాట్లాడుతూ.. మావోయిస్టు పార్టీకి మద్దతు ఇవ్వడం వల్ల కలిగే పరిణామాల గురించి వివరించారు. ఎవరైనా తెలియని వ్యక్తులు గ్రామంలోకి ప్రవేశిస్తే వారు వెంటనే పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం చలికాలం కావడంతో బెడ్‌షీట్లు, ప్లేట్లు పంపిణీ చేశారు.



# యువకుడి హల్ చల్...

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** మండలపరిధిలోని దాసుతండా పంచాయతీ సింగ్యతండాలో ఓ యువకుడు వీరంగం సృష్టించి కత్తి పట్టుకొని చుట్టుపక్కల ఇళ్లలోనికి వెళ్లి భయభ్రాంతులకు గురిచేశారు. టేకులపల్లి ఎస్ఐ అలకుంట రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం...టేకులపల్లి మండలంలోని సింగ్యాతండా గ్రామానికి చెందిన బోడ వెంకన్న తన బంధువైన బోడ గన్నా ఇంట్లో లేని సమయంలో బోడ గన్న భార్య బోడ రజిత ఒక్కరే సమయంలో భయభ్రాంతులకు గురి చేశాడు. బోడ రజితన ఒక్కరే ఉండగా.. ఇంట్లోకి వెళ్లి భూమి తగదాల విషయంలో ఆమెను బూతులు తిడుతూ చేతులతో కొట్టి వాషింగ్ మిషిన్,



మూడు బైక్లు ద్వంసం చేశాడు. వారిని చంపేస్తానని బెదిరించాడు. బోడ రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజేందర్ తెలిపారు.

# కొట్లాట కేసులో వ్యక్తి రిమాండ్ తరలింపు...

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** టేకులపల్లి మండలంలోని పాత తడికలపూడి గ్రామానికి చెందిన ఓ వ్యక్తిపై దాడికి పాల్పడిన నిందితుడిని రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ అలకుంట రాజేందర్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం...గత నెల 16న టేకులపల్లి మండలంలోని పాత తడికలపూడి గ్రామానికి చెందిన ఈసం వంశీ రామ్ అదే గ్రామానికి చెందిన జార కళ్యాణ్ ఇనుప రాడ్డుతో కొట్టాడు. దీంతో గురువారం నిందితుడు జార కళ్యాణ్ ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచి, రిమాండ్ తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

# చదువులో ఉండాలి.. క్రీడల్లో రాణించాలి

### యువత ముందు తరాలకు ఆదర్శంగా నిలవాలి

### ఉన్నత లక్ష్యలను సాధించాలి

### క్రికెట్ ప్రారంభ వేడుకల్లో డీఎస్పీ రవీందర్ రెడ్డి



**మణుగూరు ఆర్ సి/పినపాక,సూర్య(మేజర్ న్యూస్) -** యువత చదువులో ముందుంటూనే.. నేటి యువత ముందు తరాలకు ఆదర్శంగా నిలవాలని మణుగూరు డిఎస్పీ వి.రవీందర్ రెడ్డి అన్నారు. గురువారం పినపాక మండలంలోని ఎల్చిరెడ్డిపల్లి గ్రామంలోని క్రికెట్ మైదానంలో గంగిరెడ్డి పెద్ద రంగారెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యం, క్రమశిక్షణను పెంపొందిస్తాయన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి, సమాజానికి బాధ్యతగల పౌరులుగా ఎదగాలన్నారు. భగత్ సింగ్ చూపిన దేశభక్తి, ధైర్యసాహసాలు నేటి యువతకు మార్గదర్శకాలని పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని అన్నారు. గ్రామాలలో పౌరులు భాధ్యతగా ఉండాలని, గ్రామాలలో ఎవరైన అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. గ్రామలలోని యువత పోలీసులతో కలిసి పనిచేస్తే అద్భుతమైన సమాజాన్ని నిర్మించవచ్చన్నారు. ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరాలు జరుగుతున్నాయని సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తతంగా ఉండాలని తెలిపారు. అనుమానిత వ్యక్తుల నుండి వచ్చే మెసేజ్ లకు ఫోన్ కాల్ లకు స్పందించవద్దని తెలిపారు. ప్రజలు తమ వ్యక్తిగత సమాచారం ఇతరులకు తెలియజేయవద్దని సూచించారు. సైబర్ నేరాలు అడ్వాన్స్ దశలోకి చేరాయని ఇప్పుడు తెలిసిన స్నేహితులు, బంధువుల పేరుతో ఫోన్ చేసి ఆపదలో ఉన్నాము అని డబ్బులు అడుగుతున్నారని అలాంటి ఫోన్ వస్తే వారితో మాట్లాడిన తర్వాత నిజమని తెలిస్తేనే స్పందించాలని సూచించారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులను ఆయన అభినందిస్తూ, ఇలాంటి క్రీడా కార్యక్రమాలు యువతను చెడు అలవాట్లకు దూరంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. అనంతరం క్రికెట్ టోర్నమెంట్‌ను అధికారికంగా ప్రారంభించి యువకులతో కలిసి క్రికెట్ ఆడి క్రీడాకారులతో ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ గొంది గోపాలకృష్ణ, ఎంపిడిఓ సంకీర్త్, సిఐ వెంకటేశ్వరరావు, ఎంపివో వెంకటేశ్వర రావు, స్థానిక సర్పంచ్ కొర్సా విజయలక్ష్మ, క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు గంగిరెడ్డి సతీష్ రెడ్డి, గంగిరెడ్డి సంతోష్ రెడ్డి, గోపాల్ రెడ్డి, సంజీవ్ రెడ్డి, దేవిరెడ్డి వెంకట్రామిరెడ్డి, క్రీడాకారులు, క్రీడాభిమానులు, యువకులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల మహాసభను జయప్రదం చేయండి

### పాల్వంచలో పోస్టర్ ను ఆవిష్కరించిన ఉద్యమకారులు

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో ఉద్యమకారులకు ప్రకటించిన హామీలను నెరవేర్చాలని తెలంగాణా ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో ఈ నెల 10 వ తేది సాయంత్రం నాలుగు గంటలకు సూర్యాపేట జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించ తలపెట్టిన రాష్ట్ర ఉద్యమకారుల మహాసభను జయప్రదం చేయాలని ఉద్యమకారులు పిలుపునిచ్చారు. గురువారం పాల్వంచ అమరవీరూల స్థూపం వద్ద ఉద్యమకారులు పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉద్యమకారులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు క్రింద న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఉద్యమకారులకు సంక్షమ బోర్డును ఏర్పాటు చేయాలని,గుర్తింపు కార్డులు జారీ చేయాలని,నెలకు గౌరవ వేతనం రూ 30 వేలు అందించాలని, కేసీఆర్ పాలనలో అక్రమంగా పెట్టిన కేసులను,ఉపా కేసులతో సహా అన్నీ కేసులను భేషరుతుగా ఎత్తివేయాలని,అమరవీరుల స్మృతివనం వంద ఎకరాల్లో ఎర్పాటు చేసి,సెక్రటిరియేట్ ముందున్న అమరజ్యోతి మ్యూజియంను అధికారికంగా ప్రారంభించి, సందర్శకులకు అనుమరి ఇవ్వాలని, ప్రతి జిల్లా కేంద్రంలో ఉద్యమకారులకు స్మారక భవనం నిర్మించాలని, (అస్సాం రాష్ట్రం కోక్రాబార్ లో అమరవీరుల స్థూపం వలె నిర్మించాలి) ఉద్యమకారులకు, అమరవీరుల కుటుంబాలకు భీమా సౌకర్యం కల్పించాలని,హెల్త్ కార్డులు మంజూరు చేసి, ఈయస్ ఐ సౌకర్యంతో పాటు ఉచిత బస్సు పాసులు అందచేయాలని, ఉద్యమకారుల కుటుంబాలకు ప్రభుత్వ పథకాలలో, విద్య, ఉద్యోగ, రాజకీయ పదవుల్లో మొదటి ప్రాధాన్యత ఇస్తూ, 2 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, ఉధ్యమసమయంలో నష్టపోయిన ఉద్యమకారులందరికి ప్రభుత్వం 50శాతం సబ్సిడితో కోటి రూపాయలు రుణాలు అందించి వ్యాపార అభివృద్ధికి సహకరిందాలని, తెలంగాణ అమరవీరుల చరిత్రను,తెలంగాణ విద్యార్థి ఉద్యమ చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలనే 12 అంశాలతో కూడిన సమస్యలను నెరవేర్చాలని సూర్యాపేట నూతన బస్టాండ్ నుండి సభా ప్రాంగణం వరకు భారీ ర్యాలీ అనంతరం మహా సభ వుంటుందని రాష్ట్రంలోని ఉద్యమకారులందరు హాజరుకావాలని పిలుపునిస్తూ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉధ్యమకారులు మల్లెల రామనాథం, బరగడి దేవదానం, సయ్యద్ రషీద్, శివలెంక అశ్విని కుమార్, శ్రీపాద సత్యనారాయణ,నబీ సాహెబ్, యస్.డీ.టీ హుస్సేన్, శనగ రామచందర్ రావు, కుడికాల ఆంజనేయులు, ఉబ్బన శ్రీను, బుడగం నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

# దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జడ్పీటిసి పైడి



**దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్) -** మండలపరిధిలోని ఎర్రగుంపు గ్రామంలో ఇటీవల మరణించిన తాటి సూర్యనారాయణ దశ దిన కర్మ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి పైడి వెంకటేశ్వరరావు పాల్గొని..వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దొడ్డాకుల రాజేశ్వరరావు. తాటి చంద్రం. తాటి పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

# చలికాని రంగారావుని పరామర్శించిన పైడి వెంకటేశ్వరరావు



**దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని పట్వారి గూడెం గ్రామంలోసీనియర్ నాయకుడు చలికాని రంగారావుని గురువారం మాజీ జడ్పీటిసి పైడి వెంకటేశ్వరరావు పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి యోగ క్షమాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో దొడ్డాకుల రాజేశ్వరరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోయ్యల అచ్యుతురావు, తదితరులు పాల్గొన్నారు.

# కిరాణా షాపుల్లో చైనా మాంజా విక్రయించరాదు

### రేగళ్ల రేంజర్ జస్వంత్ ప్రసాద్

**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని గాలిపటం నిషేధిత చైనా మాంజా దారం కిరాణా షాపులో అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అటవీశాఖ రేగళ్ల రేంజర్ జస్వంత్ ప్రసాద్ అన్నారు. ఈ మేరకు గురువారం మండల పరిధిలోని మర్కోడులోని పలు కిరాణా షాపులను ఆకస్మికంగా సందర్శించి దుకాణాల్లో ప్రమాదకరమైన చైనా మంజా దారాలను అమ్మొద్దన్నారు. పిల్లలు గాలిపటాలను ఎగురవేయడానికి సాధారణ దారాలు ఉపయోగించాలన్నారు. కిరాణా షాపు వ్యాపారులు ఎక్కడ కూడా చైనా మాంజా దారంతో కలిగిన గాలిపటాలను పిల్లలకు విక్రయించరాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ భాస్కర్, ఫారెస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రీ ప్రైమరి అదనపు గది ప్రారంభం



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండల పరిధిలోని స్టేషన్ తడకలపూడి మండల ప్రజాపరిషత్ పాఠశాలలో ప్రీప్రైమరి అదనపు గదిని స్థానిక సర్పంచ్ తేజావత్ అను రమేష్ , కాంప్లెక్స్ హెచ్ఎం దారావత్ రామ్ చందర్ చందర్ లు గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోత్. హచ్ లాల్, ఉపాధ్యాయులు వి. రవి, బి. సుజాత, పంచాయతి సెక్రటరి. ధరావత్. అజయ్, ఉప సర్పంచ్ లేజావత్, సుమన, వార్డు మెంబర్స్ లకావత్. రమేష్, మూడ్. నరేష్, మూతి, కల్పన ఎఎపిసి. ఛైర్మన లకావత్. లక్ష్మ ,ప్రీ ప్రైమర్రి, పాఠశాల సిబ్బంది, పిల్లల తల్లిరంద్రులు పాల్గోన్నారు.